

19 వ వసంతంలోకి ...

# సూర్య

www.suryaa.com

ఏలూరు జిల్లా పశ్చిమ గోదావరి జిల్లా

శనివారం,8 నవంబర్ 2025

8 పేజీలు

## కొనుగోలు కేంద్రాల ద్వారా

# మద్దతు ధర పొందాలి

- ధాన్యం అమ్ముకున్న 48 గంటల్లో రైతులు ఖాతాల్లో డబ్బు జమ
- రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి వెల్లడి



**ముసునూరు,మేజర్‌న్యూస్:** ముసునూరు మండలం కొర్లగుంట గ్రామం కో-ఆపరేటివ్ సొసైటీ నందు శుక్రవారం రాత్రినూజివీడు నియోజకవర్గంలో తొలిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార పౌరసంబంధాలశాఖ మంత్రి కొలుసు పార్థసారథి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రికొలుసు పార్థసారథి మాట్లాడుతూ మాట్లాడుతూ రైతులు ఆరుగాలం పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించాలని లక్ష్యంతో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ద్వారా కొనుగోళ్లను ప్రారంభించడం జరిగిందన్నారు. రైతులు నష్ట పోకుండా ప్రభుత్వం కల్పించిన గిట్టుబాటు ధరకే వారి ధాన్యాన్ని అమ్ముకోవాలని సూచించారు. రైతులు తమ పంటను కనీస మద్దతు ధర కన్నా తక్కువకు అమ్ముకోవాల్సిన అవసరం లేదన్నారు.దళారులు లేక మధ్యవర్తులు మరియు మిల్లర్ల చేతిలో రైతులు నష్టపోకూడదని స్పష్టం చేశారు. ఈ-పంట నమోదు చేసుకుని ఈకేవైసీ పూర్తి చేసుకున్న రైతులు వద్ద మాత్రమే ధాన్యము కొనుగోలు చేయడం జరుగు తుందన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత రైతులు ధాన్యం అమ్ముకోవడానికి పడేకష్టాలు తీరాయని అన్నారు. గతంలో ప్రభుత్వం సూచించిన సుదూర ప్రాంతంలో ఉన్న మిల్లులకే ధాన్యాన్ని తోలవలసి వచ్చేదని,నేడు ఆ పరిస్థితి లేదన్నారు.పంట కోతకు వచ్చిన అన్ని ప్రదేశాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డివిజనల్

- తరువాయి 2లో..

## ఆరోగ్యవంతమైన జీవనానికి

# సేంద్రియ ఉత్పత్తులు దోహదం

- శాసనసభ ఉపసభాపతి కనుమూరి,
జిల్లా కలెక్టర్ నాగరాణి, ఎమ్మెల్యే పులపర్తి





**భీమవరం,మేజర్‌న్యూస్ :** డిఆర్డిఏ ఆధ్వర్యంలో పశ్చిమగోదావరి జిల్లా కేంద్రమైన భీమవరం పీపీ రోడ్డు విస్సాకోడేరు వంతెన డౌన్‌లో ఏర్పాటుచేసిన సేంద్రియ ఉత్పత్తుల అంగడిని రాష్ట్ర శాసనసభ ఉపసభాపతి కనుమూరి రఘురామ కృష్ణంరాజు, జిల్లా కలెక్టర్‌చదలవాడ నాగరాణి, భీమవరం శాసన సభ్యులు, పిఏసి చైర్మన్ పులపర్తి రామాంజనేయులు సంయుక్తంగా ప్రారంభించారు. ఉపసభాపతి కనుమూరి రఘురామ కృష్ణంరాజు మాట్లాడుతూ సేంద్రియ ఉత్పత్తుల అమ్మకాల అంగడి సాంప్రదాయ బద్ధంగా మంచి వాతావరణంలో ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఎస్ హెచ్ జిల ద్వారా సేంద్రియ ఉత్పత్తుల అంగడిని నిర్వహించడం ఒక శుభ పరిణామం అన్నారు. ప్రస్తుత తరుణంలో ప్రజలు క్రిమి సంహారక మందులు వినియోగించిన కూరగాయలు, పప్పుధాన్యాలు వినియోగించిన కారణంగా అనేక అనారోగ్య రుగ్మతలకు గురి అవుతున్నారన్నారు. పెద్దఅమీరంలో కూడా సేంద్రీయ ఉత్పత్తుల అంగడి ప్రారంభించడానికి స్టోర్ తయారవు తుందని, రానున్న పది రోజుల్లో

- తరువాయి 2లో..

# మోటారు బైక్‌లు,బంగారం చోరీ చేసిన ఐదుగురు దొంగలు అరెస్ట్





**ఏలూరు,మేజర్ న్యూస్ :** నూజివీడు,దెందులూరు పోలీస్ స్టేషన్లో పరిధిలో 9 లక్షల 8వేలు విలువైన 21 ద్విచక్ర వాహనాలు స్వాధీనం చేసుకోగా, పెదవేగి పోలీస్ స్టేషన్ పరిధిలో 7లక్షల 10 వేలు విలువ కలిగిన బంగారు ఆభరణాలు స్వాధీనం చేసుకున్నట్లు శుక్రవారం ఏలూరులోని జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎస్పీ కె.ప్రతాప్ శివకిషోర్ వెల్లడించారు. నూజివీడు పట్టణ, చుట్టుప్రక్కల మండలాల్లో బైక్‌లు దొంగతనములు చేస్తున్న ఐదుగురు యువకులును నూజివీడు టౌన్ పోలీసులు అరెస్టు చేశారు. దలాయి గణేశ్‌ఏ నాగఏ నాగ పవన్ గణేశ్,రెల్లి పేట, నూజివీడు పట్టణం, చౌటపల్లి సుబాష్‌ఏ సుబ్బు,గొల్లపల్లి గ్రామం, నూజివీడు మండలం,చౌటపల్లి సుబాష్‌ఏ సుబ్బు,గొల్లపల్లి గ్రామం, నూజివీడు మండలం,షేక్ ఆసిఫ్ ఉల్లాఏ ఆసిఫ్,అప్పారావు కాలని,నూజివీడు,చిత్తూరి అజయ్ కుమార్‌ఏ అజయ్, అప్పారావుకాలని,నూజివీడుఅనేవారినిశుక్రవారం దెందులూరు మండలం సోమవరపుపాడు హైవే వద్ద అరెస్టు చేసినట్లు ఎస్‌పి తెలిపారు.

నూజివీడు డిఎస్‌పి కెవివిఎన్‌వి ప్రసాద్ అద్వర్యంలో నూజివీడు టౌన్ సిఐ పి.సత్య శ్రీనివాస్,టౌన్ ఎస్‌ఐ కె.నాగేశ్వరరావు,సిబ్బంది శ్రీనివాస రావు, అశోక్,ఉదయ్‌కిరణ్,రామ కృష్ణా,సేకు రాదా కృష్ణా,తదితరులు ఉన్నారు.

## ఎస్‌హెచ్‌జి గ్రూపులకు బ్యాంకర్లు వెంటనే

# రుణాలు మంజూరు

- జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి



**భీమవరం,మేజర్‌న్యూస్ :** శుక్రవారం జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి లబ్ధిదారులకు పీఎం స్వనిధి,వీవర్స్ ముద్ర, ఎస్‌హెచ్‌జి గ్రూపు రుణాలు మంజూరుపై జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి జిల్లాలోని వివిధ బ్యాంకుల మేనేజర్లు, బ్యాంక్ కంట్రోలర్స్, మెప్మా, డిఆర్‌డిఏ, వివిధ శాఖల అధికారులతో జూమ్‌కాన్ఫరెన్స్‌ద్వారా సమీక్షించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ పీఎం స్వనిధి కింద లబ్ధిదారులకు రుణాలు మంజూరు, నిధులు విడుదలలో కొన్ని బ్యాంకుల అధికారులు తాత్సరం చేయడంపై కలెక్టర్ అసహనం వ్యక్తం చేశారు. వీధి వ్యాపారుల రుణాలు మంజూరులో లబ్ధిదారులసిబిల్‌పరిశీలన మినహాయింపు చేసి సొమ్ము విడుదల చేయాలన్నారు. వీవర్స్ ముద్ర రుణాలు మంజూరులో ప్రత్యేక శ్రద్ధ

- తరువాయి 2లో..

# నిర్లక్ష్యం వహించే ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులను ఉపేక్షించేది లేదు

- 3 నెలల నుండి చెబుతున్నా టాయిలెట్ల నిర్మాణాలలో ఎటువంటి పురోగతి లేదు
- అధికారుల పనితీరుపై జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి ఆగ్రహం



**ఏలూరు,మేజర్‌న్యూస్ :** విధులపట్ల నిర్లక్ష్యం, నిర్దేశించిన లక్ష్యాలను పూర్తిచేయని అధికారులను ఉపేక్షించేదిలేదని, వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటానని జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులను హెచ్చరించారు. జిల్లాలోని సంక్షేమ వసతి గృహాలలో, అంగన్వాడీ కేంద్రాలు, పర్యాటక శాఖకు చెందిన ప్రదేశాలలో టాయిలెట్లు నిర్మాణ పనులపై ఆర్ డబ్ల్యూ ఎస్., సంక్షేమ శాఖల అధికారులతో కలెక్టర్ జూమ్ కాన్ఫరెన్స్ శుక్రవారం ద్వారా కలెక్టర్ సమీక్షించారు. జిల్లాలోని సంక్షేమ వసతి గృహాలకు టాయిలెట్లు మంజూరు చేసి 3 నెలల సమయం దాటినా ఇంకా టాయిలెట్లు నిర్మించకపోవడంతో జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. టాయిలెట్లు నిర్మాణంలో గత రెండు నెలల నుండి ఎటువంటి పురోగతి కనిపించని కామవరపుకోట, జీలుగ మిల్లి, కైకలూరు, ముదినేపల్లి, పోలవరం, కలిదిండి మండలాల ఆర్‌డబ్ల్యూఎస్ ఇంజనీరింగ్ అధికారుల పనితీరుపై కలెక్టర్ అసంతృప్తి వ్యక్తంచేస్తూ,24 గంటల లోగా పనులలో పురోగతి ప్రదర్శించని సంబంధిత అధికారులను సస్పెండ్ చేస్తానని హెచ్చరించారు.సాంఘిక సంక్షేమ వసతి గృహాలకు మంజూరుచేసిన టాయిలెట్లు,త్రాగునీటి

- తరువాయి 2లో..

## అయ్యప్ప స్వామి వారి దేవస్థానంలో

# 37వ రోజు దాతల సహకారంతో బిక్ష





**జంగారెడ్డిగూడెం,మేజర్‌న్యూస్ :** మండలంలోని గుర్వాయిగూడెంలో వేంచేసియున్న శ్రీ హరిహర సుత అయ్యప్ప స్వామి వారి దేవస్థానంలో శుక్రవారం 37వ రోజు భిక్ష దాతలుగా సీతంపేట వాస్తవ్యులు చిలకలపూడి వెంకటేశ్వరరావు,గంగా రత్నం,జంగారెడ్డి గూడెంకు చెందిన శాశ్వత అన్నదాతలుకొప్పులసత్యనారాయణ,శివనాగలక్ష్మి దంపతులు జరిపించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ట్రస్ట్ ప్రెసిడెంట్ చిన్ని వాసు స్వామి,నెక్కలపూడి సూర్యచంద్ర రావు,రొక్కం కృష్ణారావు,కొల్లేపర కృష్ణారావు, బాకీ శ్రీనివాసరెడ్డి వచ్చిన భక్తులకు అన్ని సదుపాయాలు కలుగజేశారు.

## 11న ఆగిరిపల్లి జడ్.పి.హెచ్ పాఠశాలలో జాబ్ మేళా

**ఆగిరిపల్లి,మేజర్‌న్యూస్:** మండల కేంద్రమైన ఆగిరిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం ఉదయం 9 గంటలకు రాష్ట్ర గృహ నిర్మాణ,సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి ఆధ్వర్యంలో రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ద్వారా జాబ్ మేళ నిర్వహిస్తున్నట్లు జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి ఎన్.జితేంద్ర బాబు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 17 కంపెనీల సంబంధించిన ప్రతినిధులు పాల్గొంటారని, 1135 మందికి నిరుద్యోగ యువతి,యువకులు ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరుగుతుందని,ఈ జాబ్ మేళ కు అర్హతలు ఎస్ఎస్సి,ఇంటర్ ఐ.టి.ఐ.,డిగ్రీ,బి.ఫార్మసీ,బి.టెక్ తదితర కోర్సులు పూర్తిచేసిన వారికి ఉద్యోగ అవకలు లభించునని,కావున అర్హతగాల అభ్యర్థులందరూ ఈ జాబ్ మేళను సద్వినియోగపరుచుకోవాలని పేర్కొన్నారు. ఇతర వివరాలకు 8374039719, 9491694228 ను (9988853335 టోల్ ఫ్రీ) ఈ జాబ్ మేళకు హాజరు అయ్యే అభ్యర్థులు తమ బయోడేటా,సర్టిఫికెట్స్ జిరాక్స్‌తో హాజరు కావాలని తెలిపారు.

## ఉద్యమకారులకు మనోబలాన్నిచ్చిన వందేమాతరం



**పెనుగొండ,మేజర్‌న్యూస్:** స్వాతంత్ర పోరాటంలో వందేమాతరం గేయం ఉద్యమకారులకు మనోబలాన్ని ఇచ్చి సామాన్యులను సమరయోధులుగా మార్చిందని ఎస్వీకేపీ ,పితాని వెంకన్న జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కెవిఆర్ సూర్యనారాయణ అన్నారు.

వందే మాతరం గీతం 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ప్రభుత్వ ఆదేశానుసారం శుక్రవారం ఎస్వీకేపీ జూనియర్ కళాశాలలో ఉదయం 10 గంటలకు అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది,విద్యార్థులచే వందేమాతర గీతాలాపన చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో సుమారు 800 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

## వేల్పుచర్ల హైస్కూల్లో కంప్యూటర్లు, లాప్టాప్ చోరీ కేసులో ముగ్గురికి జైలు శిక్ష

**ఏలూరు,మేజర్‌న్యూస్:** ముసునూరు పోలీస్ స్టేషన్ పరిధిలోనివేల్పుచర్ల హైస్కూల్లో కంప్యూటర్స్, ల్యాప్టాప్ లను 2018 జనవరి 8 వ తేదీన స్కూలు తాళాలు పగలగొట్టి అందులో కంప్యూటర్స్ లాప్టాప్‌లు దొంగతనం చేసినట్లు స్కూల్ ప్రధానోపాధ్యాయులు లింగాల వీర వెంకట సత్యనాగేంద్రరావు ఇచ్చిన ఫిర్యాదు పై విచారణ జరిపిన న్యాయస్థానం ముగ్గురికి జైలు శిక్ష విధించింది. ఎనిమిది నెలల సాధారణ జైలు శిక్ష,ఒక్కొక్కరికి వెయ్యి రూపాయల జరిమానా విధించింది. ముసునూరు ఎస్సై సత్యనారాయణ కేసు నమోదు చేశారు. దొంగతనానికి పాల్పడిన ఎస్ కె అక్బర్ ,షేక్ మహబూబ్ మియా ,మేకా సాయి రామ్,ముగ్గురు వ్యక్తులను పట్టుకొని వారి వద్ద నుంచి స్కూల్లో దొంగలించిన కంప్యూటర్స్ లాప్టాప్స్ స్వాధీనపరుచుకుని వారిన అరెస్ట్ చేశారు. ఈ కేసుల్లో సత్యనారాయణ ముసునూరు ఎస్సై చార్జిషీట్ ఫైల్ చేయడమైనది. కేసులలో నూజివీడు ఏ పీపీ ప్రసన్న ఫిర్యాదులు తరఫున వాదనను కోర్టు వారికి వినిపించగా ఈ కేసులో ఏకీభవించిన కోర్టు వారు ఎ 2. షేక్ మహబూబ్ మియా సింగరాయపాలెం గ్రామం,కొణిజర్ల మండలం, ఖమ్మం జిల్లా మేకా సాయిరాం సంవత్సరాలు, కల్లూరు గ్రామము మండలం, ఖమ్మం జిల్లా ఇద్దరు ముద్దాయి లకు ఈ కేసులో 8 నెలల సాధారణ జైలు శిక్ష ప్రతి ఒక్కరికి 1000 రూపాయలు జరిమానా విధించారు. 1వ అదనపు జుడిషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ నూజివీడు కోర్ట్ వారు,ఈ రోజు శిక్షను ఖరారు చేశారు. ఈ కేసులో సాక్షులను కోర్ట్ లో సకాలంలో ప్రవేశపెట్టి సాక్ష్యం వారితో సాక్ష్యం చెప్పించడంలో ప్రత్యేక ప్రతిభను చూపించి శిక్ష పడడంలో కీలక పాత్ర పోషించిన నూజివీడు డి.ఎస్.పి,నూజివీడు రూరల్ సిఐ, ముసునూరుఎస్సై చిరంజీవి,కోర్ట్ మానిటరింగ్ కానిస్టేబుల్ ను జిల్లా ఎస్పీ అభినందించారు.

## ఆత్రేయపురంలో వందేమాతర గీతాలాపన

### – వందేమాతరం గీతానికి 150 ఏళ్లు

**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** దేశభక్తి గీతం వందే మాతర గీతం రచించి 150 ఏళ్లు పూర్తయిన సందర్భంగా శుక్రవారం మండల పరిషత్ కార్యాలయం వద్ద సామూహిక వందేమాతరగానంఎంపిడిఓ బి.కె.ఎస్.ఎస్. వెంకట రామన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తొలి బెంగాలి ఐపిఎస్ ఆఫీసర్ బంకించంద్ర చటర్జీ సరిగా నూట యాభై ఏళ్ల క్రితం ఇదే రోజున ఈ గేయ రచనకు శ్రీకారం చుట్టారు అని తెలిపారు. వందేమాతరం గీతం భారత జాతీయ చైతన్యానికి ప్రతీకగా, స్వాతంత్ర్య ఉద్యమంలో ప్రజలకు ఉత్సాహాన్నిచ్చిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి ఎంపీడీవో పి.వి.ఆర్.కె. రాజు, ఎంఈఓ పి.వి.ప్రసాదరావు, ఎపిఓ విజయ రెడ్డి, ఎపియం గంగాధర్, కార్యదర్శి, పి.వి.ఆర్.కె.ప్రసాద్, మండల పరిషత్ సిబ్బ ంది, విద్యాశాఖ సిబ్బంది, ఆశా వర్కర్లు, డ్వాక్రా మహిళలు,ఉపాధికూలీలు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రజల్లో దేశభక్తిని పెంపొందింపజేసిన గేయం వందేమాతరం

**కాకినాడ, మేజర్ న్యూస్ :** వందేమాతరం గేయం భారతీయుల్లో దేశభక్తిని పెంపొందింప చేసిందని ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా జడ్పీ చైర్మన్ వి.వేణుగోపాలరావు పేర్కొన్నారు. శుక్రవారం వందేమా తరం గేయానికి 150 వసంతాలు పూర్తయిన సందర్భాన్ని పురస్కరిం చుకుని కాకినాడ జడ్పీ కార్యాలయంలో జెడ్పీ చైర్మన్ వి.వేణు గోపాలరావు.. జెడ్పీ సీఈవో లక్ష్మణరావు ఇతర సిబ్బందితో కలిసి వందేమాతరం గేయాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా వందేమా తరం గేయ రచయిత బంకించంద్ర ఛటర్జీ చిత్ర పటానికి పూలమా లలతో అలంకరించారు. ఈ సందర్భంగా జెడ్పీ చైర్మన్ వి.వేణుగో పాలరావు మాట్లాడుతూ.. వందేమాతరం గేయం భారతీయుల్లో దేశభక్తిని పెంపొందింప చేసిందన్నారు. స్వరాజ్య పోరాటంలో ప్రతి ఒక్కరిలోను స్వతంత్ర స్ఫూర్తిని నింపిందని జడ్పీచైర్మన్‌వేణుగోపాలరావు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ప్రజా పరిషత్ ఏవో మందపల్లి బుజ్జిబాబు, ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ సమావేశానికి హాజరైన ఎంపీ హరీష్

**అమలాపురం, మేజర్ న్యూస్ :** ఢిల్లీలో శుక్రవారం జరిగిన కార్మిక, జౌళి మరి యు నైపుణ్యాభివృద్ధి శాఖల పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ సమావేశానికి అమలా పురం ఎంపీ హరీష్ బాలయోగి హాజర య్యారు. అంతర్జాతీ య మరియు దేశ కార్మిక సంస్థ లక్ష్యాల ను సాధించడానికి చేస్తున్న కృషిని ఈ సమావేశంలో ప్రస్తావించారు.

## కొనుగోలు కేంద్రాల ద్వారా మద్దతు ధర పొందాలి

మొదటిపేజి తరువాయి

పంచాయతీ అధికారి యం.పి.యల్.సుందరి, వ్యవసాయ సహాయ సంచాలకులు వై.సుబ్బారావు,తహశీల్దారు డి.ప్రశాంతి, యంపిడివో పి.ఏసుబాబు,వివిధ శాఖల అధికారులు,మండల వ్యవసాయ శాఖ అధికారి ఏ.చాముండేశ్వరి,గ్రామ సచివాలయ ఉద్యోగులు, ప్రజా ప్రతినిధులు, కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యవంతమైన జీవనానికి సేంద్రియ ఉత్పత్తులు దోహదం

మొదటిపేజి తరువాయి

ప్రారంభిస్తామని తెలిపారు. ఇదే తరహాలో అన్ని మండలాల్లో ప్రారంభించడానికి చర్యలు తీసుకోవాలని కోరారు. పశ్చిమ గోదావరి జిల్లాలను ఆదర్శంగా తీసుకొని మిగతా జిల్లాల్లో కూడా ఇటువంటి సేంద్రియ ఉత్పత్తులు అమ్మకాల స్టోర్లను ప్రారంభిస్తే బాగుంటుందని అభిప్రాయపడ్డారు. జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ నేడు సేంద్రియ ఆహారం భుజించడం చాలా ముఖ్యమన్నారు. సాగులో క్రిమిసంహారక మందులు వినియోగించిన ఉత్పత్తులను తినడం ద్వారా ప్రజల ఆరోగ్యంపై చాలా ప్రభావాన్ని చూపుతున్నాయన్నారు. ఒకసారి సేంద్రియ ఉత్పత్తులను వినియోగిస్తే మరలఅవే వినియోగిస్తారని ఇవిరుచికరంగా ఉంటాయని స్పష్టం చేశారు. కూరగాయలు, ఆకుకూరలు, మిల్లెట్స్,పాలు,జున్ను,రాగి జావా,మొలకలు, పండ్లు, బెల్లం,వివిధ రకాల బియ్యం, తదితర వస్తువులను ఈ స్టోర్ ద్వారా అమ్మడం జరుగుతుందని తెలిపారు. మామూలు కూరగాయలు ధరలకే సేంద్రియ ఉత్పత్తుల అమ్మకాలు ఉన్నాయని, ప్రజలు విరివిగా వినియోగించే ఆరోగ్యాన్ని సంరక్షించుకోవాలని కోరారు. శాసనసభ్యులు పీఏసీ చైర్మన్ పులపర్తి రామాంజనేయులు మాట్లాడుతూ సేంద్రియ ఉత్పత్తులు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఎ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎంఎస్ఎస్ వేణుగోపాల్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జెడ్.వెంకటేశ్వరరావు,లైవ్లీ హుడ్స్ డిపిఎం కుసుమ కుమారి,ఆర్ వై ఎస్ ఎస్ డిపిఎం నూకరాజు,జిల్లా పరిశ్రమల శాఖ అధికారి యు.మంగపతి రావు,పాలకోడేరు ఏపీఎం భారతి,మండల సమైక్య ప్రెసిడెంట్ లక్ష్మీకుమారి,పాలకోడేరు తహసిల్దార్,ఎంపీడీవో, డిడిఆర్‌డిఏ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## నిర్లక్ష్యం వహించే ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులను ఉపేక్షించేది లేదు

మొదటిపేజి తరువాయి

పనులు వెంటనే పూర్తి చేయాలనీ అధికారుల ను కలెక్టర్ ఆదేశించారు. సంబంధిత సంక్షేమ శాఖల అధికారులు తమ శాఖకు చెందిన వసతి గృహాలకు మంజూరైన పనులు పూర్తిఅయ్యేలా సంబంధిత ఇంజనీరింగ్ శాఖ అధికారులతో ఎప్పటి కప్పుడు చర్చించాలన్నారు. సంక్షేమ వసతి గృహాలకు అవసరమైన మౌలిక సదుపాయాలకు సంబంధించి ప్రతిపాదనలను వెంటనే సమర్పించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. వసతి గృహాలలో విద్యార్థులకు దోమతెరలు అందించాలని, సిసి కెమెరాలు ఏర్పాటుచేయాలన్నారు. దోమలకారణంగా విషజ్వరాలు ప్రబల కుండా వసతి గృహాలఆవరణలో ఫాగింగ్ చేయించాలన్నారు. సిపిఒ వాసుదేవరావు, సంక్షేమ శాఖల అధికారులు, క్షేత్రస్థాయి సిబ్బంది, వసతి గృహాల అధికారులు పాల్గొన్నారు.

## ఎస్‌హెచ్‌జి గ్రూపులకుబ్యాంకర్లు వెంటనే రుణాలు మంజూరు

మొదటిపేజి తరువాయి

తీసుకొని నిర్దేశించిన లక్ష్యాలకు మించి రుణాలు అందజేయాల న్నారు. కొన్ని బ్యాంకులు లబ్ధిదారులకు 60 సంవత్సరాలు వయసు దాటితే రుణాలు మంజూరు చేయడం లేదని కలెక్టర్ దృష్టికి తీసుకురాగా బ్యాంకు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి రుణాల మంజూరుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వచ్చే సమావేశం నాటికి బ్యాంకులు లబ్ధిదారులకు నూరు శాతం రుణాలు మంజూరు చేసి ప్రగతి చూపించాలన్నారు. జూమ్ కాన్ఫరెన్స్ లో లీడ్ బ్యాంక్ మేనేజర్ నాగేంద్రప్రసాద్, మెప్మా పీడీ హెబ్సిబా, డిఆర్‌డిఏ పిడి ఎంఎస్ఎస్ వేణుగోపాల్, జిల్లా చేనేత శాఖ అధికారి కె.అప్పారావు, వివిధ బ్యాంకుల మేనేజర్లు, కంట్రోల్లోర్స్ తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు వైద్య సేవలు అభినందనీయం





**తాడేపల్లిగూడెం,మేజర్ న్యూస్ :** పేదలకు ఉచితంగా వైద్య సేవలు అందించడం అభినందనీయమని పలువురు వక్తలు పేర్కొన్నారు. భారతీయ జనతా పార్టీ ఎస్టీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి, ఎస్సీ ఎస్టీ జిల్లా మానిటరింగ్ కమిటీ సభ్యుడు సింగం జగపతి రామయ్య పుట్టినరోజు సందర్భంగా స్థానిక మాగంటి ఫంక్షన్ హాల్‌లో శుక్రవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ పుట్టినరోజు అంటే అనవసర ఆర్భాటాలు చేయకుండా ప్రధాని మోదీ ని ఆదర్శంగా తీసుకుని పేదలకు వైద్య సేవలు అందించటం అభినంద నీయమని అన్నారు. మున్సిపల్ మాజీ కౌన్సిలర్ స్వర్గీయ సింగం పట్టాభి విగ్రహం ఏర్పాటు చేయాలని వక్తలు కోరారు.ఈ కార్యక్రమం లో రాజమండ్రి జీఎస్ఎల్ హాస్పిటల్ సౌజన్యంతో మెగా మెడికల్ క్యాంపు నిర్వహించారు. కాన్సర్, గుండె, ఊపిరితిత్తులు, షుగర్, బిపి, నేత్ర వైద్యం, దంత వైద్యం తదితర అన్ని విభాగాలకు సంబంధించి పరీక్షలు చేసి,ఉచిత చికిత్స, మందులు అందజేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ చోళ్ళ బొజ్జి రెడ్డి,మున్సిపల్ కమీషనర్ ఎం.ఏసుబాబు, బిజెపి జిల్లా అధ్యక్షురాలు అయితంపూడి శ్రీదేవి, బిజెపి తాడేపల్లిగూడెం నియోజకవర్గ ఇన్చార్జ్ ఈతకోట తాతాజీ, జిల్లా మీడియా కన్వీనర్ నరిసే సోమేశ్వరరావు,పసుపులేటి రామారావు, జనసేన నాయకుడు చాపల రమేష్, సింగం సుబ్బారావు, చీకటి మిల్లి మంగరాజు,సింగం త్రిమూర్తులు తదితరులు మాట్లాడారు.

## స్వతంత్ర ఉద్యమానికి,దేశభక్తి కి ప్రతీక వందేమాతర గీతం



**జీలుగుమిల్లి, మేజర్ న్యూస్ :** దేశ స్వతంత్ర ఉద్యమానికి, దేశభక్తి, జాతీయతకు నేటికీ ప్రతీకగా నిలిచిన వందేమాతరం గేయం స్ఫూర్తిదాయకమని వాల్మీకి విజ్ఞాన కేంద్రం ప్రధానాచార్యులు ఎం వి ఎస్ సుబ్రహ్మణ్యం అన్నారు. నేటికీ వందేమాతరం గేయానికి 150 సంవత్సరాలు వచ్చిన సందర్భంగా వాల్మీకి విజ్ఞాన కేంద్రం పాఠశాల నందు వందేమాతరం గేయానికి 150 వ జయంతి వేడుకను జరిపారు. అలాగే వందేమాతరం గేయ స్ఫూర్తి ప్రదాత బంకించంద్ర చటర్జీ చిత్రపటానికి పువ్వులతో నివాళులర్పించినారు.ఋషితుల్యుడు బంకించంద్ర చటర్జీ " ఆనంద మఠం " నవల ద్వారా 1772లో జరిగిన సాదు,సాధు సన్యాసులు జరిపిన మొట్టమొదటి స్వతంత్ర ఉద్యమాన్ని స్ఫూర్తిగా తీసుకుని ప్రశ్నించారు. వందేమాతరం' పూర్తి గేయాన్ని నేటి విద్యార్థులుకి నేర్పవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందని అన్నారు. అలాగే విద్యార్థులందరూ 10 గంటలకు 'వందేమాతరం' పూర్తి గేయాన్ని రాగయుక్తంగా ఆలపించారు.ఈ సందర్భంగా 'వందేమాతరం' స్ఫూర్తి ప్రదాత బంకించంద్ర చటర్జీ చిత్రాన్ని పాఠశాల విద్యార్థి తెలిపేటి వెంకటేష్ రెడ్డి బ్లాక్ బోర్డు పై వేసి అలరించాడు. ఈ కార్యక్రమంలో యు.శివ శంకర్,కే గౌరీశ్రీ,వి కామేశ్వరి, కే వెంకటేశ్వర రావు, వి లక్ష్మి, పేరం మహేష్,విద్యార్థులు తన్మయి, బాల భార్గవిలు పాల్గొన్నారు.

## విద్యార్థులచే వందేమాతర ర్యాలీ



**పాలకొల్లు,మేజర్ న్యూస్ :** స్థానిక జీవి ఆర్ ఎం వి ఎస్ పాఠశాల ఆవరణ నందు వందేమాతరం" గేయానికి 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు,భారత ప్రభుత్వం శుక్రవారం దేశవ్యాప్తంగా ఒక ప్రత్యేక కార్యక్రమాన్ని ప్రారంభించింది. ఈ సందర్భంగా విశ్రాంత ప్రిన్సిపల్ డాక్టర్ సంగినీడి వెంకట రంగ రావు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ కార్యక్రమం దేశభక్తి స్ఫూర్తిని నింపడానికి,స్వాతంత్ర్య పోరాటంలో 'వందేమాతరం' స్వాతంత్ర సంగ్రామంలో వందేమాతరం అనే నినాదం ఉత్కృష్టమైన పాత్ర పోషించిందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాయపూడి భవానీ ప్రసాద్.రూరల్ లయన్స్ క్లబ్ అధ్యక్షుడు చావ్వ సతీష్. ఉపాధ్యాయులు టీ మధుసూదన్ రెడ్డి.జి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు,

# ద్వారక తిరుమల మండలంలో 4 ధాన్యం కొనుగోలు కేంద్రాలు





**ద్వారక తిరుమల,మేజర్ న్యూస్:** స్థానిక శాసనసభ్యులు మద్దిపాటి వెంకటరాజు ఆదేశాల మేరకు మండలంలోని 4 రైతు సేవా కేంద్రాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు ద్వారకాతిరుమల వ్యవసాయ అధికారి చెన్నకేశవులు,తహసిల్దార్ సుబ్బారావు సంయుక్తంగా తెలియజేశారు. ఇప్పటికే ఈ ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులకు అవసరమైన మేర గోనె సంచులు సిద్ధంగా ఉన్నాయని ధాన్యం ఎవరైతే రైతులు ఈ రైతు సేవా కేంద్రాల వద్ద విక్రయిస్తారు. ఒక రోజులోనే ప్రభుత్వం డబ్బులు చెల్లించటం జరుగుతుందని తెలిపారు. ఈ అవకాశాన్ని రైతులందరూ వినియోగించుకోవాలని ఎప్పుడు ఎవరికి ఏ ఇబ్బంది వచ్చినా మండల వ్యవసాయ అధికారి చెన్నకేశవ, స్థానిక వ్యవసాయ సహాయకులు, రెవిన్యూ సిబ్బందికి సంప్రదించాలని తెలిపారు. మండల పరిషత్ కార్యాలయం నందు గ్రామాల వ్యవసాయ సహాయకులకు,ధాన్యం కొనుగోలు కేంద్ర సిబ్బందికి ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ప్రభుత్వం 1క్వింటాల్‌కీ సాధారణ రకం.

రూ.2369లు గాను గ్రేడ్ ఎ రకం ధాన్యానికి రూ.2389లు గడిచిన సంవత్సరం కంటే ఈ సంవత్సరం 69 పెరిగిందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో మండల డిప్యూటీ తహసిల్దార్ నాగరాజు, మండల వ్యవసాయ విస్తరణ అధికారి ఏపూరి వనిల,మండల ఆర్ ఐ మండలంలోని వ్యవసాయ ఉద్యానవన సహాయకులు, ధాన్యం కొనుగోలు కేంద్రాల సిబ్బంది, రెవిన్యూ సిబ్బంది, పాల్గొన్నారు.

## ముందస్తు పరీక్షల ద్వారా క్యాన్సర్ నివారణకు చర్యలు



**భీమడోలు, మేజర్ న్యూస్ :** ప్రాణాంతక క్యాన్సర్ ను ముందస్తు పరీక్షల ద్వారా తొలి దశలోనే గుర్తించి నివారణకు చర్యలు తీసుకుంటే దాని అంతం సాధ్యమవుతుందని.పూళ్ళ, గుండుగొలను ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యులు డాక్టర్ శరణ్య, డాక్టర్ అరుణ జ్యోతి, డాక్టర్ ప్రదీప్ తెలిపారు. ఆయా ప్రాథమిక కేంద్రాల పరిధిలో ఆరోగ్య విస్తరణ అధికారులు లక్ష్మణరావు, మధుసూదన రావు ఆధ్వర్యంలో శుక్రవారం జాతీయ క్యాన్సర్ అవగాహన దినోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. పలు ప్రాంతాలలో అవగాహన కార్యక్రమాలను చేపట్టారు. పురవీధులలో ర్యాలీలు నిర్వహించారు. మానవహారాలుగా ఏర్పడ్డారు. ఇటీవల కాలంలో వైద్య ఆరోగ్య శాఖ ద్వారా నిర్వహించిన వివిధ సర్వేల ద్వారా క్యాన్సర్ వ్యాధి అనుమానితులకు నిర్ధారణ కోసం నిర్వహిస్తున్న వైద్య పరీక్షలు, క్యాన్సర్ వ్యాధి బాధితులకు ప్రభుత్వపరంగా అందుతున్న సహాయ సహకారాలు వైద్య సేవలు గురించి వివరించారు. క్యాన్సర్ వ్యాధి రాకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు ,ఆహార అలవాట్లు ఇతర అంశాల గురించి వివరించారు.

## కృష్ణా జిల్లా క్రీడా జట్టుకు ఎంపికైన హీల్ విద్యార్థులు



**ఆగిరిపల్లి,మేజర్ న్యూస్:** నవంబర్ 5వ తేదీన గుడివాడ ఎన్టీఆర్ స్టేడియంలో జరిగిన స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఎస్జీఎఫ్ఐ) సెలక్షన్స్‌లో మండల పరిధి తోటపల్లి గ్రామంలో గల హీల్ స్కూల్ విద్యార్థులు వివిధ ఆటల పోటీల్లో కృష్ణాజిల్లా జట్టుకు ఎంపికయ్యారని శుక్రవారం ప్రిన్సిపాల్ వై.లతా చౌదరి తెలిపారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అండర్ 19 విభాగం అథ్లెటిక్స్ లో కె.లక్ష్మీధర్,బి.పవన్, వి.కిషోర్ ఎంపిక కాగా,800 మీటర్ల,మూడు వేల మీటర్ల పరుగు పందెం, వాలీబాల్ పోటీలో అండర్ 17 విభాగంలో వి.అలేఖ్య ఎంపికైనట్లు తెలిపారు. ఈ ఎంపికైన విద్యార్థులు నవంబర్‌లో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో కృష్ణాజిల్లా తరపున ప్రాతినిధ్యం వహించడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో హీల్ వ్యవస్థాపక అధ్యక్షులు డా. కోనేరు సత్య ప్రసాద్,సి.ఈ.ఓ. కూరపాటి అజయ్ కుమార్, వైస్ ప్రిన్సిపల్ మిక్కిలినేని హరీష్, పి.ఈ.టి నాగరాజు,కోచ్ లు శ్రీనివాస్ రెడ్డి(ఈనాడు), జెట్లీ తదితరులు విద్యార్థులను అభినందించారు.

## శ్రీ చైతన్యలో విద్యార్థులకు కంటి ,దంత పరీక్షలు



**పెనుగొండ ,మేజర్ న్యూస్ :** విద్యార్థులకు విద్యతో పాటు ఆరోగ్యం మీద అవగాహన కల్పించడానికి హెల్త్ క్యాంపులు నిర్వహిస్తున్నామని చైతన్య సంస్థల ఏజీఎం పార్థసారధి అన్నారు.శ్రీచైతన్య స్కూల్లో స్మార్ట్ లివింగ్ ప్రోగ్రాంలో భాగంగా అమరావతి ఐ హాస్పిటల్ ఆధ్వర్యంలో విద్యార్థులకు హెల్త్ క్యాంపు నిర్వహించారు. ఈ సందర్భంగా పాలకొల్లు రత్నాస్ డెంటల్ క్లినిక్ వారు పాల్గొని విద్యార్థిని విద్యార్థులకు కంటి పరీక్షలు,దంత పరీక్షలు నిర్వహించి విద్యార్థిని విద్యార్థులకు ఆరోగ్య పరిరక్షణ కోసం పలు సూచనలు సలహాలు చేసి మందులు పంపిణి చేసారు.ఈ కార్యక్రమంలో రీజనల్ ఇంచార్జు రాజ్ కుమార్, ఉదయ్ భాస్కర్, కోఆర్డినేటర్ వెంకటేశ్వరరావు, ప్రిన్సిపల్ నాగార్జున, డీన్‌గణేశ్వరి ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ షిరిడి సాయిబాబా పాదుకలు మా ఇంటికి రావడం అదృష్టం





– మేయర్ షేక్ నూర్జహాన్-ఎస్ఎంఆర్ పెదబాబు దంపతులు

**ఏలూరు,మేజర్ న్యూస్ :** శ్రీ షిరిడి సాయిబాబా వారు ధరించిన పాదుకలు మేయర్ ఇంటికి రావడం అదృష్టంగా భావిస్తున్నామనీ నగరపాలక సంస్థ మేయర్ షేక్ నూర్జహాన్-ఎస్ ఎం ఆర్ పెదబాబు దంపతులు అన్నారు. మేయర్ నూర్జహాన్ పెదబాబు మాట్లాడుతూ శ్రీ షిరిడి సాయిబాబా వారి వారసులు మహాల్సపతి కుటుంబం ముని మనవాళ్ళ ద్వారా స్థానిక ఎస్ఎంఆర్ నగర్ లో ఉన్న మేయర్ నూర్జహాన్ పెదబాబు ఇంటికి బాబా వారి పాదుకలు తీసుకువచ్చారనీ మేయర్ తెలిపారు. హిందూ,ముస్లిం భక్తులను ఆకట్టుకున్న మహా ఆధ్యాత్మిక గురువు బాబా వారు అన్నారు. అటువంటి గురువు పాదుకలు వారి ఇంటికి రావడం సంకల్ప బలంగా భావిస్తున్నామనీ మేయర్ నూర్జహాన్ అన్నారు.గతంలో కూడా బాబా వారి పాదుకలు మేయర్ ఇంటికి వచ్చాయని తెలిపారు.ఈరోజు ఇంటికి వచ్చిన బాబా వారి పాదుకులను ఎస్ఎంఆర్ పెదబాబు తల మీద పెట్టుకొని మేయర్ నూర్జహాన్ బాబా వారి చిత్రపటాన్ని పట్టుకొని మేళ తాళాలతో బాబా వారికి ఇష్టమైన గులాబీ పువ్వులు చల్లుతూ ఇంట్లోకి తీసుకు వెళ్లి కుటుంబ సమేతంగా పూజా కార్యక్రమాలు నిర్వహించి హారతులు ఇచ్చామని మేయర్ నూర్జహాన్ పెదబాబు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆదివారపేట శ్రీ షిరిడి సాయి ప్రేమ మందిర్ చైర్మన్‌శ్రీ ఇసుకపల్లి తాతారావు (ఐటిఆర్),ఆలయానికి చెందిన పలువురు సేవకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.కార్పొరేటర్లు జున్నూరు కనక నరసింహారావు, సబ్బన్న శ్రీనివాసరావు,దేవరకొండ శ్రీనివాసరావు,పాము శామ్యూల్ తదితరులు పాల్గొన్నారు.

# అప్పడా సర్టిఫికెట్ లేకుంటే ఆక్వా రైతులకు ఇబ్బంది

– సంఘ అధ్యక్షులు గాంధీ భగవాన్ రాజు



**పాలకొల్లు,మేజర్ న్యూస్:** ఆక్వా రైతులకు ఫీడ్ కంపెనీలు మేత ధరలు తగ్గించకుండా మోసగిస్తున్నాయని జై భారత్ క్షీరా రామ ఆక్వా రైతు సంఘం అధ్యక్షులు గొట్టుముక్కల గాంధీ భగవాన్ రాజు పాలకొల్లులో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో విమర్శించారు. రొయ్య ల మేత కిలోకు రు.6 తగ్గించాలని ప్రభుత్వం ఆదేశించిన నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తున్నారని, ఈ రాయితీ రైతులకు అందటం లేదని అన్నారు. ఫీడ్ కంపెనీ తో పాటు హేచరీ కంపెనీలు, ప్రాసెసింగ్ ప్లాంట్లు కూడా ఆక్వా రైతులను దగా చేస్తున్నాయని ఆయన ధ్వజమెత్తారు.

– **అప్సడా ధ్రువీకరణ పత్రం ప్రతి రైతు పొందాలి** –ప్రతి ఆక్వా రైతు అప్సర ధ్రువీకరణ పత్రం పొందాలని లేదంటే భవిష్యత్తులో ఈ సర్టిఫికెట్ లేని రైతుల నుంచి రొయ్యలను కొనుగోలు చేయబోరని గాంధీ భగవాన్ రాజు అన్నారు. ఈ సర్టిఫికెట్ ఆక్వారైతులు ఈజీగా పొందేందుకు సీఎం చంద్రబాబు, వ్యవసాయ శాఖ మంత్రి అచ్చం నాయుడు, కమిషనర్ ఆదేశాలు జారీ చేశారని ఈసందర్భంగా అందుకు వారందరికీగాంధీ భగవాన్ రాజు కృతజ్ఞతలు తెలిపారు. ఈసమావేశంలో సంఘ నేతలు బోనం చినబాబు, మేడిది జాన్ డేవిడ్ రాజు, సంఘ సభ్యులు, రైతులు పాల్గొన్నారు.

# బ్రిటీష్ వారిని భయపెట్టిన నినాదం వందేమాతరం



**కామవరపుకోట,మేజర్‌న్యూస్:** వందేమాతరం గీతం రచించి 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా శుక్రవారం రావికంపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు ఉమ్మడి భీమరాజు అధ్యక్షతన సామూహిక వందేమాతర గీతాలాపన కార్యక్రమం నిర్వహించారు. భీమరాజుమాట్లాడుతూ భకించంద్ర చటర్జీ వందేమాతరం గీతాన్ని రచించి ఈ రోజుకి 150 సంవత్సరాలు పూర్తయ్యిందని..వందేమాతరంనాడు స్వాతంత్రోద్యమ నినాదంగా మారి.. దేశభక్తికి ప్రతీకగా నిలిచిందన్నారు.ఈనినాదం బ్రిటిష్‌వారి గుండెల్లో గుబులు పుట్టించి... బ్రిటిష్ వారిని భయపెట్టి దేశభక్తి నెలకొల్పే నినాదంగామారి..భారతీయులను ఏకతాటిమీద నిలబెట్టిన గొప్ప గేయం అని కీర్తించారు. కార్యక్రమంలో సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు ప్రసాద్ ప్రసంగించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పేదల పాలిట ఆపన్న హస్తం సీఎం సహాయ నిధి

– రూ.1లక్ష 25 వేల చెక్కు అందించిన విప్ బొలిశెట్టి శ్రీనివాస్



**తాడేపల్లిగూడెం,మేజర్ న్యూస్ :** సీఎం సహాయ నిధి రూ.1 లక్ష 25 వేల చెక్కుల ను అందించిన బొలి శెట్టి శ్రీనివాస్. ఆర్థిక ంగా ఇబ్బందులతో ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటున్న తాడేపల్లిగూడెం నియోజక వర్గానికి చెందిన ఇద్దరుకు నేడు ఆయన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందించారు. తాడేపల్లిగూడెం మూడో వార్డుకు చెందిన సింధూరీకు రూ.85వేల చెక్కును వైద్యం నిమిత్తం అందించారు. అదేవిధంగా 25వ వార్డుకు చెందిన ఎస్. శ్రీనివాస్ రావు అనువారికి బ్రెయిన్ స్ట్రోక్ తో రావడంతో ఆయనకు వైద్యం నిమిత్తం సీఎం రిలీఫ్ ఫండ్ నుండి 40 వేల రూపాయలను అందించారు.

## వందేమాతరం గేయం దేశ గౌరవానికి,ఐక్యతకు ప్రతీక



**పెనుగొండ ,మేజర్ న్యూస్ :** భారత స్వాతంత్ర్య సమరయోధులకు ప్రేరణగా నిలిచిన, దేశభక్తి గీతంగాప్రతి భారతీయుని హృదయంలో ప్రత్యేక స్థానం సంపాదించిన 'వందే మాతరం' గేయానికి 150 ఏళ్ల పూర్తయిన సందర్భంగా పెనుగొండ మేజర్ గ్రామపంచాయతీ ఆవరణలో కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నక్క శ్యామల సోని శాస్త్రి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ వందే మాతరం గేయం మన దేశ గౌరవానికి, ఐక్యతకు ప్రతీక. స్వాతంత్ర్య సమరంలో ఈ గీతం యోధుల హృదయాల్లో జ్వాలలు రేపింది. మన దేశభక్తి భావాన్ని మేల్కొలిపే స్ఫూర్తి గీతం. మన తరాలు ఈ గీతాన్ని గర్వంగా జపిస్తూ దేశాభివృద్ధికి కృషి చేయాలి" అని అన్నారు. కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది, ఆశ వర్కర్లు, అంగనవాడి సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొని 'వందే మాతరం' గీతాన్ని సమూహంగా ఆలపించారు. దేశభక్తి నినాదాలతో ఆవరణం మార్మోగింది. చరిత్ర ప్రకారం,బంకిమ్ చంద్ర ఛటర్జీ 1875 నవంబర్ 7న అక్షయ నవమి రోజు ఈ మహోన్నత గేయాన్ని రచించారు. ఆ తర్వాత ఈ గీతం భారత స్వాతంత్ర్య ఉద్యమానికి ప్రేరణగా మారి, దేశ ఐక్యతకు చిహ్నంగా నిలిచింది.కార్యక్రమం ముగింపు సందర్భంగా సర్పంచ్ శ్యామల సోనీ శాస్త్రి పాల్గొన్న వారందరికీ ధన్యవాదాలు తెలుపుతూ భవిష్యత్తులో ఇలాంటి దేశభక్తి కార్యక్రమాలు తరచుగా నిర్వహించాలని సూచించారు.

## భీమడోలులో సామూహిక వందేమాతర గీతాలాపన




**భీమడోలు,మేజర్ న్యూస్ :** వందేమాతరం గీతం 150 సంవత్సరాల పూర్తి చేసుకున్న నేపథ్యంలో తహసిల్దార్ బి రమాదేవి ఆధ్వర్యంలో తహసిల్దార్ కార్యాలయంలో శుక్రవారం వందేమాతరం గీతాలాపన కార్యక్రమాల్ని నిర్వహించారు. ఇదేవిధంగా హై స్కూల్లో జరిగిన కార్యక్రమంలో తహసిల్దార్ తో పాటు, మండల పరిషత్ అభివృద్ధి అధికారి పద్మావతి దేవి,మండల విద్యాధికారి భాస్కర్ కుమార్,ఎస్సై మదీనా భాష పాల్గొన్నారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ దేశభక్తిని, జాతీయ స్ఫూర్తిని పెంపొందించే లక్ష్యంతో ప్రభుత్వ ఆదేశాల మేరకు సామూహిక వందేమాతరం గీతాలాపన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. గీత రచయిత బిపిన్ చటర్జీకి నివాళు లు సమర్పించారు. వందేమాతరం గీతం ఆవిర్భావం, జాతీయగీతంగా గుర్తింపు,స్వాతంత్ర పోరాటంలో గీతం భాగస్వామ్యం గురించి వివరించారు.కార్యక్రమంలో హై స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు పద్మజ పాల్గొన్నారు.

# చెత్త కుప్పలు వద్దు - మొక్కలు ముద్దు



– సర్పంచ్ అడపా నాగలక్ష్మి ఆధ్వర్యంలో అవగాహన

**కొయ్యలగూడెం రూరల్,మేజర్ న్యూస్ :** కొయ్యలగూడెం మండల పరిధిలో ఉన్నటువంటి రామానుజా పురం గ్రామపంచాయతీ సర్పంచ్ అడపా నాగలక్ష్మి ఆధ్వర్యంలో చెత్త కుప్పలు వద్దు – మొక్కలు ముద్దు అనే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముందుగా గ్రామంలో మొక్కలు నాటి వాటి విశిష్టతను ప్రజలకు తెలియపరిచారు.

అదేవిధంగా మహిళలు పొడి చెత్త తడి చెత్త పై అవగాహన కలిగి ఉండాలని అన్నారు.పంచాయతీ సిబ్బందికి తడి చెత్త పొడి చెత్త వేరువేరుగా అందజేయాలనే మరి మరి కోరారు. గ్రామపంచాయతీ పరిధిలో ప్రతి ఒక్కరూ సింగల్ యూజ్ ప్లాస్టిక్ విధానాన్ని అనుసరించాలని తెలిపారు. ప్రభుత్వం స్వచ్ఛభారత్ స్వచ్ఛత ఆంధ్ర – స్వర్ణాంధ్ర స్వచ్ఛతహి వంటి కార్యక్రమాలతో పరిసరాల పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని అన్నారు. పంచాయతీ కార్యాలయం వద్ద వందేమాతరం జాతీయగీతం.

150 సంవత్సరములు పూర్తి అయిన సందర్భంగా గీతాన్ని ఆలపించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ,ఎంపీటీసీ సభ్యులు, పంచాయతీ కార్యదర్శి ,అడపా రాంబాబు (వీఆర్వో), ఎస్. వి .సుబ్బారావు (వీఆర్వో) సచివాలయ సిబ్బంది ,కూటమి నాయకులు ,గ్రామ పెద్దలు పలువురు పాల్గొన్నారు.

# కామవరపుకోట వైసీపీ అధ్యక్షుడిగా బీఎస్ఎన్



**కామవరపుకోట,మేజర్న్యూస్:** మండల కేంద్రమైన కామవరపుకోట టౌన్ వైసీపీ అధ్యక్షుడిగా ఎవరు ఎంపికవుతారన్న ఉత్కంఠకు శుక్రవారంతో తెరపడింది. కామవరపుకోట టౌన్ ఎంపీటీసీ– 1 బొల్లు సత్యనారాయణ ( బీఎస్ఎన్ ) వైసీపీ నూతన అధ్యక్షుడిగా ఎంపికయ్యారు. నియోజకవర్గ వైసీపీ కన్వీనర్ కంభం విజయరాజు ఆధ్వర్యంలో మండల వైసీపీ అధ్యక్షులు రాయంకుల సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో బీఎస్ఎన్ను వైసీపీ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కొత్తూరుకు చెందిన నానాది సాగర్ కిరణ్ సుదీర్ఘకాలంగా ఈ పదవిలో కొనసాగుతూ వచ్చారు. ఈ క్రమంలోనే వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని మండల వైసీపీ అధ్యక్షులు రాయంకుల బీసీ అస్త్రం ప్రయోగించారు. గత కొంత కాలంగా ఈ పదవి బీసీ నేతకే కట్టాబెట్టాలని ఆయన చేసిన ప్రయత్నాలు ఫలించాయి.మిగిలిన సామాజిక వర్గాలను కూడా బ్యాలెన్స్ చేస్తూ వస్తున్నారు. మండల ఎస్సీసెల్ పదవిని సైతం కోట పంచాయతీకే చెందిన పంచాయతీ బోర్డు మెంబర్ శిరిశెట్టి సిద్ధిరాజుకు ఇవ్వగా ఇప్పుడు ఎంపీటీసీగా ఉన్న బీఎస్ఎన్ను వ్యూహాత్మకంగా టౌన్ పార్టీ ప్రెసిడెంట్గా ఎంపిక చేశారు. టౌన్ వైసీపీ అధ్యక్షుడిగా ఎంపికైన బీఎస్ఎన్ను రాయంకుల తో పాటు మండల,కోట టౌన్ వైసీపీ నాయకులు ఘనంగా సన్మానించారు.

## ప్రతికూల వార్తాంశాలపై అధికారులు వెంటనే స్పందించాలి

### – జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి



**ఏలూరు,మేజర్ న్యూస్ :** పత్రికలలో ప్రచురించడబడిన ప్రతికూల వార్తాంశాలపై అధికారులు వెంటనే స్పందించి పరిష్కార చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. వత్రికలలో ప్రచురించబడిన ప్రతికూల వార్తాంశాల పరిష్కార చర్యలపై జిల్లా అధికారులతో కలెక్టర్ టెలి కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు,శాఖల కార్యకలాపాలపై ప్రతీరోజు వివిధ దినపత్రికలలో ప్రచురించిన ప్రతికూల వార్తాంశాలను జిల్లా అధికారుల పరిశీలన నిమిత్తం వాట్సాప్ గ్రూప్ లో పోస్ట్ చేయడం జరుగుతున్నదని, వాటిని పరిశీలించి, సదరు వార్తాంశం పై క్షేత్రస్థాయిలో పరిశీలించి, తీసుకున్న చర్యలను, స్పందనను సమర్పించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతికూల వార్తాంశాలపై తీసుకున్న చర్యలపై అత్యంత ప్రాధాన్యత ఇస్తున్న దృష్ట్యా అధికారులు ప్రతికూల వార్తాంశాలపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి స్పందన చర్యలు తీసుకుని, పరిష్కార చర్యలు సదరు దినపత్రికలో ప్రచురించబడేలా అధికారులు చూడాలన్నారు. జిల్లా జాయింట్ కలెక్టర్ ఎం.జె. అభిషేక్ గౌడ, డిపిఓ కె. అనురాధ, ట్రాన్స్కో ఎస్ఈ సాల్మన్ రాజు, డిఈ ఓ వెంకటలక్ష్మమ్మ, ఆర్ డబ్ల్యూ ఎస్ ఎస్ఈ త్రినాథ్ బాబు, డిఎంహెచ్ఓ డా. అమృతం, డిటిసి షేక్ కరీం , ప్రభృతులు పాల్గొన్నారు.

## రైతుల రక్షణ కోసం ఏపి రైతు సంఘం పోరాటం



జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్ : రైతు రక్షణ కోసం రైతు సంఘం అనేక పోరాటాలు సాగిస్తోందని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాస్ చెప్పారు. జంగారెడ్డిగూడెం రోటరీ క్లబ్ హాలులో ఈనెల 8న నిర్వహిస్తున్న రైతు సంఘం జిల్లా మహాసభ నిర్వహణ కోసం పట్టణంలో జెండాలు,తోరణాలతో శుక్రవారం అలంకరించారు. ముందుగా స్థానిక ప్రజా సంఘాల కార్యాలయంలో మహాసభ నిర్వహణపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కె.శ్రీనివాస్ మాట్లాడుతూ జిల్లా మహాసభల నిర్వహణ గురించి వివరించారు. రైతాంగ సమస్యలను కూడా చర్చించటం జరుగుతోందని తెలిపారు. భవిష్యత్తు కార్యాచరణ ఈ మహాసభలో రూపొందిస్తామని తెలిపారు. రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు వి.కృష్ణయ్య సీనియర్ నాయకులు వై.కేశవరావు, జిల్లా నలుమూలల నుండి రైతు సంఘాల నాయకులు పాల్గొంటారని వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు బొడ్డు రాంబాబు,మాండ్రు సూర్య చంద్రం, పి.సూర్యారావు అందుగుల ప్రభాకర రావు,తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ కేసులతో నిలువరించాలని చూస్తే సహించేదే లేదు

### – బహుజనులంతా ఏకమై తగిన గుణపాఠం చెబుతారు : రామకృష్ణ యాదవ్



**కైకలూరు,మేజర్ న్యూస్ :** భారత చైతన్య యువ జన పార్టీ జాతీయ అధ్యక్షులు బోడె రామచంద్ర యాదవ్ పిలుపు మేరకు కైకలూరు నియోజకవర్గం అధ్యక్షులు తోకల రామకృష్ణ యాదవ్ ఆధ్వర్యంలో నియోజకవర్గాన్ని బలోపేతం చేసే దిశగా అడుగులు వేస్తూ కుల,మత,జాతి,వర్గ ప్రాంత భేదం లేకుండా యువకులను చైతన్య పరుస్తున్నారు. పూర్తిస్థాయిలో గ్రామాలను అవసరమైన అభివృద్ధికి కావలసిన మౌలిక అవసరాలను దృష్టిలో ఉంచుకొని అవినీతి రహిత ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంగా తీర్చిదిద్ది. ప్రజలందరికీ సహాయపడే విధంగా మెరుగైన పథకాలు తీర్చిదిద్దే విధంగా రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తామని పేర్కొన్నారు.రాష్ట్రంలో ఎక్కడైనా ప్రజలకు అన్యాయం జరిగిన బాధితుల పక్షాన నిలబడి పోరాటం చేస్తూ బాధితులకు తన సొంత నిధులతో ఆర్థిక సాయం ప్రకటించిన సందర్భాలు కూడా ఉన్నవి అన్నారు. ఇలాంటి ప్రజా నాయకుడి పై అక్రమ కేసులతో ఆపలేరని ఈ విషయాన్ని తీవ్రంగా ఖండించారు.ఇలా అక్రమ కేసులతో ఆయనను నిలువరించాలని చూస్తే బహుజనలంతా ఏకమై తగిన గుణపాఠం చెపుతామని రామకృష్ణ యాదవ్ హెచ్చరించారు.

## యాదవ సంఘం మండల అధ్యక్షులుగా మేకల శ్రీను



**జీలుగుమిల్లి,మేజర్ న్యూస్ :** యాదవ సంఘం మండల అధ్యక్షులుగా తాటకులగూడెం గ్రామానికి చెందిన మేకల శ్రీను ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు పోలవరం నియోజకవర్గం యాదవ సంఘం అధ్యక్షులు నాలి శ్రీనివాస్ తెలిపారు. తాటాకుల గూడెంలో శుక్రవారం నాలి శ్రీనివాస్ యాదవ్ జిల్లా ఉపాధ్యక్షులు ముద్రగడ చెన్నారావు సమక్షంలో జీలుగుమిల్లి మండల యాదవ సంఘం కమిటీని నియమించారు. మండల అధ్యక్షులుగా మేకల శ్రీను సెక్రెటరీగా ములకాల సుబ్బారావు ఉపాధ్యక్షులుగా పేరం జగన్ కోశాధికారిగా అయ్యప్ప శాఖ కార్యదర్శిగా మురళిని నియమించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు మాట్లాడుతూ సంఘం అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తోట బాలు, రవీంద్ర, గుడ్ల రాంబాబు, దుర్గారావు, మేకల మంగరాజు, నేరుసు నరేంద్ర, రాయి సుబ్బారావు,యాదవ సంఘం నాయకులు యువకులు పాల్గొన్నారు.

## శక్తి టీంచే డ్రోన్లతో గస్తీ చర్యలు

### – విద్యార్థులకు బ్యాడ్టచ్, గుడ్ టచ్పై అవగాహన



**ఏలూరు, మేజర్ న్యూస్:** జిల్లా ఎస్పీ ఆదేశాలపై ఏలూరు జిల్లా శక్తి టీం సభ్యులు అన్ని పాఠశాలలలో కాలేజీలలో గుడ్ టచ్ బ్యాడ్టచ్" పై అవగాహన కల్పిస్తూ డ్రోన్లతో గస్తీ నిర్వహించారు.జిల్లా ఎస్పీ కె.ప్రతాప్ శివ కిషోర్ ఆదేశాలపై బాలికల భద్రతను ప్రథమ ప్రాధాన్యంగా తీసుకుంటూ, జిల్లా వ్యాప్తంగా స్కూళ్లు, కళాశాలల వద్ద ఆకతాయిలు వేధింపులకు పాల్పడకుండా నివారించేందుకు శక్తి టీం సభ్యులు ప్రత్యేక చర్యలు తీసుకున్నారు.డ్రోన్ కెమెరాల సహాయంతో పాఠశాలలు, కళాశాలలు పరిసరాల్లో గస్తీ నిర్వహిస్తూ, అనుమానాస్పదంగా తిరిగే వ్యక్తులపై పర్యవేక్షణ కొనసాగించారు. బాలికలకు 'గుడ్ టచ్ – బ్యాడ్ టచ్'అనే ముఖ్యమైన అంశంపై అవగాహన కల్పిస్తూ, వారి హక్కులపై, రక్షణ మార్గాలపై వివరంగా చర్చించారు.ఏవైనా వేధింపులు జరిగిన సందర్భంలో డయల్ 112, 181 కు లేదా శక్తి టోల్ ఫ్రీ నెంబర్ 7993485111కు కాల్ చేయాలి అనే విషయాన్ని స్పష్టంగా తెలిపారు.

## తపస్ హైస్కూల్‌లో వందేమాతరం 150 వ సంవత్సర వేడుకలు





**జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్ :** జంగారెడ్డిగూడెంలోని తపస్ ఇంగ్లీషు మీడియం హై స్కూల్ లో వందేమాతరం 150వ సంవత్సర వేడుకలను దేశభక్తి ఉత్సాహంతో శుక్రవారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు అద్భుతంగా అక్షరాలను వందేమాతరం ఆకారంలో నేలమీద కూర్చుని ప్రదర్శించారు. కార్యక్రమం జాతీయ పతాక ఆవిష్కరణతో ప్రారంభమై, అనంతరం వందేమాతరం,జనగణమన సమూహగానంతో జరిగింది. ఈ సందర్భంగా తపస్ స్కూల్ కమిటీ చైర్మన్ దాకారపు కృష్ణ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ వందేమాతరం గీతాన్ని బంకిమ్ చంద్ర చాటో పాధ్యాయ 1875 వ సంవత్సరంలో రచించారని, ఇది మన మాతృదేశం భరతమాతను మహిమపరిచే గీతం అని అభివర్ణించారు.వందేమాతరం మన స్వాతంత్ర్య సమరయోధులలో దేశభక్తిని రగిలించిన జాతీయ గీతం కాగా, గౌరవ ప్రదంగా నిలబెట్టే జాతీయ గీతం అని వివరించారు. ఈ కార్యక్రమాన్ని ప్రిన్సిపాల్ సత్యనారాయణ,మిని మోల్ మేడం ఆధ్వర్యంలో డైరెక్టర్ బుద్దాల సురేష్ మార్గదర్శకత్వంలో విజయ వంతంగా నిర్వహించారు. విద్యార్థులాందరిలో దేశభక్తి ఉత్సా హం నింపిన ఈ కార్యక్రమం ఘనంగా ముగిసింది.

# బాల్య వివాహాలు జరగకుండా సమిష్టిగా కృషి చేయాలి

**– ఉమ్మడి జిల్లా న్యాయ సేవాధికారి కె.రత్నప్రసాద్**




**పెదవేగి,మేజర్ న్యూస్ :** రాష్ట్రన్యాయ సేవాధికార సంస్థ అమరావతి వారి ఆదేశాలు ప్రకారం ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.రత్నప్రసాద్ శుక్రవారం పెదవేగి మండలం విజయరాయి గ్రామంలోని జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల నందు బాల్య వివాహాలు వల్ల కలిగే అనర్థాలపైన అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.రత్నప్రసాద్ మాట్లాడుతూ ప్రజలను చైతన్యవంతులను చేస్తున్నప్పటికీ అక్కడక్కడ బాల్యవివాహాలు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ దురాచారాన్ని నిర్మూలించడానికి సమాజంలో ప్రతి ఒక్కరూ కృషి చెయ్యాలని అన్నారు. ఇటువంటి సంఘటనలు ఎదురైతే 1098 లేదా జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ టోల్ ఫ్రీనెంబరుకు 15100కు తెలియ జేయాలని సూచించారు. కావున బాల్య వివాహాలు జరపరాదని,అలాగే బాలికలకు ఉన్నత చదువులను చదివించి వారి ఉజ్వల భవిష్యత్తును ఇవ్వాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో ట్రైనీ మాస్టరు పి.రత్నరాజు, చైల్డ్ రైట్స్ అడ్వకేసీ ఫౌండేషన్ జిల్లా కో-ఆర్డినేటరు రవి,పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వెంకటరమణ, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు, ఉన్నత పాఠశాల నాన్ టీచింగు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## మానూరు పాఠశాల విద్యార్థులచే వందేమాతరం ప్రదర్శన



**ఏలూరు రూరల్,మేజర్ న్యూస్ :** ఏలూరు రూరల్ మండలం, మానూరు శివారు గ్రామం,మండల ప్రజాపరిషత్ పాఠశాలప్రధానోపాధ్యాయులుతేర.ప్రసాద్, ఉపాధ్యాయురాలు తాలాడ అరుణ,పాఠశాల విద్యా కమిటీ ఛైర్మన్‌పేరం రాము,గ్రామస్తులు,మానూరు గ్రామ పురవీధుల గుండా వందేమాతరం అని నినాదాలు చేసుకుంటూ జాతీయ పతాకాలతో ప్రదర్శన చేశారు.శుక్రవారం మానూరు గ్రామంలో వాడవాడలా వందేమాతరం ఉరకలు వేసింది. పాఠశాలలో జరిగిన వ్యాసరచన పోటీల్లో పాల్గొని ఉత్తీర్ణులైన తేర.అశ్విని,చేబ్రోలు.అనన్య ,కడియం సందేశ్‌కి బహుమతులు ఇచ్చి, శాలువలతో సత్కరించారు.

## నారాయణ విద్యాలయంలో వందేమాతరం ఉత్సవం



**తాడేపల్లిగూడెం, మేజర్ న్యూస్ :** బిజెపి రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు జిల్లా అధ్యక్షురాలు అయినం పూడి శ్రీదేవి, బిజెపి ఇంచార్జ్ ఈతకోట తాతాజీ సూచనలతో నీలాద్రిపురం గ్రామంలో గల నారాయణ స్కూల్‌లో బిజెపి రూరల్ మండల అధ్యక్షులు సమయమంతుల కాశీ ఆధ్వర్యంలో వందేమాతరం గీతం 150 వ సంవత్సరం ఉత్సవం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి రూరల్ మండల ఇంచార్జి నరిసే సోమేశ్వరరావు హాజరై వందేమాతరగీత రచయిత బకీంచంద్ర చటోపాధ్యాయ కి నివాళులు అర్పించడం జరిగింది. వందేమాతర ఉద్యమ స్ఫూర్తిని చాటి చెప్పే విధంగా వందే మాతరం గీతము పూర్తి పాటవాన్ని విద్యార్థులకు బిజెపి నాయకులు నరిసే సోమేశ్వరరావు కార్యకర్తలు ఆలపించారు. విద్యార్థులకు బిస్కెట్స్ చాక్లెట్స్ పంచారు. ఈ కార్యక్రమములో నల్లూరి శ్రీనివాస్, పచ్చా రామకృష్ణ, నూనె రాధ, ముళ్ళపూడి రత్నజీ తదితరులు పాల్గొన్నారు.

# వందేమాతరం గీతం దే కీలక పాత్ర

**– ఏపీ నిట్ రిజిస్ట్రార్ డాక్టర్ దినేష్ శంకర్ రెడ్డి**



**తాడేపల్లిగూడెం,మేజర్ న్యూస్ :** భారత స్వరాజ్య సమరాన్ని విజయ పదంలో నడిపి స్వాతంత్ర్య భారతదేశ నిర్మాణంలో వందేమాతరం గీతం కీలక పాత్ర పోషించిందని ఏపీ నిట్ రిజిస్ట్రార్ డాక్టర్ పి.దినేష్ శంకర్ రెడ్డి తెలిపారు. బంకించంద్ర ఛటోపాధ్యాయ రచించిన జాతీయ గీతం వందేమాతరం 150 సంవత్సరాలు పూర్తయిన చరిత్రాత్మక మైలురాయిని గుర్తుచేసుకుంటు శుక్రవారం ఏపీ నిట్ లోని పరిపాలనా భవనం వద్ద వేడుకలను ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా డాక్టర్ పి.దినేష్ శంకర్ రెడ్డి మాట్లాడుతూ వందేమాతరం స్వాతంత్ర్య సమర శంఖ నినాదమై బ్రిటిష్ వారి గుండెలవిసేలా ప్రతిధ్వనించిందని కొనియాడారు. వందేమాతరం గీతం కోట్లాదిమంది భారతీయుల హృదయాల్లో దేశభక్తిని నింపిందని వివరించారు. ముందుగా వందేమాతరం గీతాన్ని బోధన, బోధన సిబ్బంది ఆలపించారు.

డీన్ స్టూడెంట్స్ వెల్ఫేర్ డాక్టర్ కే.హిమబిందు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ఆచార్యులు రాజేశ్వర్ రెడ్డి,డాక్టర్ శారదా ప్రసన్న మాలిక్ కో ఆర్డినేటర్లు గా వ్యవహరించారు.ఈ కార్యక్రమంలో డీన్లు, అసోసియేట్ డీన్లు పలువురు ఆచార్యులు, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

# తెలుగు సంఘాల ముఖ్య సమన్వయ కర్తగా కొల్లి రమావతి



**తాడేపల్లిగూడెం,మేజర్ న్యూస్ :** ప్రపంచ తెలుగు మహాసభలకు సంబంధించి, తెలుగు సంఘాల ముఖ్య సమన్వయకర్తగా కొల్లి రమావతిని నియమించారు. గజల్ శ్రీనివాస్ నేతృత్వంలోని ఆంధ్ర సారస్వత పరిషత్తు వచ్చే జనవరి మూడో తేదీ నుంచి ఈ మహాసభల ను నిర్వహించనుంది. తెలుగు భాషా సంస్కృతి పరిరక్షణ,అభివృద్ధి,విశ్వవ్యాప్తి లక్ష్యంగా మూడురోజులపాటు వీటిని గుంటూరు లోని సత్యసాయి స్పిరిచ్యువల్ సిటీ ప్రాంగణం ( హైవే) లోని నందమూరి తారక రామారావు వేదికపై నిర్వహిస్తారు. దేశ విదేశాల నుంచి వచ్చే తెలుగు ప్రతి నిధులు, సాహిత్య, సాంస్కృతిక, చలనచిత్ర రంగాల ప్రముఖులతో పాటు ప్రత్యేకంగా వేలాది యువజనులు హాజరవుతున్నారు. విశ్వ సాహితీ కళావేదిక అధినేత, సాహితీవేత్త, తాడేపల్లిగూడెం నివాసి రమావతికి ఈ కీలక బాధ్యతలు అప్పగించారు. ఈ మేరకు నియామక పత్రం అందిందని ఆమె ప్రకటిం చారు. సదస్సులు, హస్తకళలు, చిత్రకళలు, పుస్తక ప్రదర్శనలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలెన్నో ఏర్పాటవుతున్నాయి. ప్రధానంగా కవి సమ్మేళన సమాచారానికి ఎస్.ఆర్.ఎస్. కొల్లూరి (92472 72066), కొత్తగూడెం రాజేష్ (99897 23989), వసతి సదుపాయాల వివరాలకు రమావతి (82475 19925)లను ఫోన్ ద్వారా సంప్రదించాలని పరిషత్తు ప్రకటించింది.

## ఆదివారపు పేటకు షిరిడి సాయి పాదుకలు



**ఏలూరు,మేజర్ న్యూస్ :**స్థానిక ఆదివారపు పేటలో వేంచేసియున్న శ్రీ షిరిడి సాయి ప్రేమ మందిరానికి ఆలయ వ్యవస్థాపకులు ఇసుకపల్లి తాతారావు ఆధ్వర్యంలో షిరిడీ నుండి సాయిబాబా వారి పాదుకలను తీసుకువచ్చారు. ఈ కార్యక్రమంలో సాయి బంధువులు,మహిళ సాయి సేవకులు అధిక సంఖ్యలో పాల్గొని సాయి స్తోత్రములను పఠించి,ప్రత్యేక వాహనానికి పలు రకాల పూలతో ఆకర్షణీయంగా అలంకరణ చేసి సాయి పాదుకలను నగర పురవీధులలో సాయి సంకీర్తనలతో మంగళ వాయిద్యాల మధ్య భజన చేసుకుంటూ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహిం చారు.అధిక సంఖ్యలో భక్తులు విచ్చేసి సాయి పాదుకలను దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయానికి విచ్చేసిన భక్తులచే ఆలయ ప్రధాన అర్చకులు గంగాధర్ వారి గోత్రనామాలతో విశిష్ట పూజలు నిర్వహించి తీర్థ,ప్రసాదాలను వితరణ చేశారు.


## దేశభక్తిని పెంపొందించే గేయమే వందేమాతరం

**– ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాస్**



**తాడేపల్లిగూడెం,మేజర్ న్యూస్ :** తాడేపల్లిగూడెం మార్కెట్ యార్డ్ లోని జైశ్రీరామ్ జిమ్ నందు తాడేపల్లిగూడెం శ్రీ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కొర్లేపల్లి రాము అధ్యక్షతన వందేమాతర గీతాన్ని రచించిన 150 సంవత్సరాలు అయిన సందర్భంగా జాతీయ జెండాను ఎగరవేశారు. అనంతరం పెనుగొండ శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతి భారతీయుడు గర్వించ దగిన గీతం అని అన్నారు. కొన్ని పరిస్థితుల్లో ప్రతికూల వాతావరణంలో సైతం బ్రిటిష్ వాళ్ళను బెదిరించిన గేయంగా అభివర్ణించారు. ఈ భూమిపై జనజీవనం ఉన్నంతవరకు వందేమాతర గీతం ఒక మరపురాని గీతంగా ఉంటుందని అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో కారుమూరి రవి, కొర్లపర నాగేంద్ర గుప్త, సిహెచ్ విఆర్ గుప్తా, కొర్లపర సూరిబాబు, పొనగంటి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే మద్దిపాటి ఆదేశాలతో తొలగిన సత్తన్నగూడెం డ్రైనేజీ సమస్య



**ద్వారకాతిరుమల, మేజర్ న్యూస్:** మండలంలోని రాళ్లకుంట గ్రామ పంచాయతీ సత్తన్న గూడెం ఎస్సి కాలనీలో సుమారు 15సంవత్సరాలుగా పరిష్కారం గాని డ్రైనేజీ సమస్యను తీర్చిన గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకట రాజు. ఎస్సీ కాలనీ ప్రధాన రహదారికి డ్రైనేజ్ సౌకర్యం లేక మురుగు నీరు రోడ్డు మీద పారుతూ ఆ మురుగునీరు దాటుకుని ఎస్సీ కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇబ్బందులు శాసనసభ్యులు గ్రామానికి వచ్చినప్పుడు వారి సమస్యను తెలియజేశారు.25 లక్షల రూపాయల నిధులు మంజూరు చేసి సిసి డ్రైనేజీ నిర్మాణానికి శుక్రవారం ఉదయం పనులు ప్రారంభమయ్యాయి. ఎన్నో ఏళ్ల సమస్యను శాశ్వత పరిష్కారం చూపుతున్న శాసనసభ్యులు సత్తన్న గూడెం గ్రామ ప్రజలందరూ కృతజ్ఞతలు అభినందనలు తెలియజేశారు.మా సమస్య ఇది అని తెలియజేయగానే, వెంటనే స్పందించి, సమస్యలు తీర్చుతున్న నాయకుడికి వెన్నుదన్నుగా ఉంటామని వారు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కోటగిరి రమాదేవి వేణు,గ్రామ పార్టీ నాయకులు వడ్లమూడి వెంకటేశ్వరరావు, మండల ఐటిడిపి కార్యదర్శి చవటపల్లి కుమార్ రాజా,గ్రామ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# 11న చింతలపూడి వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకారం



**జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్:** చింతలపూడి వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకారం ఈనెల 11వ తేదీ మంగళవారం ఉదయం 10 గంటలకు చింతలపూడి మార్కెట్ యార్డ్ లో నిర్వహించటం జరుగుతోందని జనసేన పార్టీ మండల అధ్యక్షులు చీదరాల మధుబాబు శుక్రవారం సూర్య డివిజన్ ప్రతినిధికి తెలిపారు. ఏఎంసీ చైర్ పర్సన్ గా చీదరాల దుర్గా పార్వతి మధు బాబు, వైస్ చైర్మన్ గా మారిశెట్టి వీర వెంకట సత్యనారాయణ,కమిటీ డైరెక్టర్లు ప్రమాణ స్వీకారం చేయనున్నారని తెలిపారు. ఏఎంసీ గౌరవ అధ్యక్షులు,ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ ఆధ్వర్యంలో జరిగే ఈ ప్రమాణ స్వీకారానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి,జిల్లా ఇన్చార్జ్ నాదెండ్ల మనోహర్ పాల్గొంటారని, విశిష్ట అతిథులుగా రాష్ట్ర వ్యవసాయం మార్కెట్ శాఖ మంత్రి కింజరాపు అచ్చం నాయుడు,ఎంపీ పుట్టా మహేష్ కుమార్,విప్, ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్,ఎమ్మెల్యేలు బడేటి రాధాకృష్ణ (చంటి), చిర్రి బాలరాజు,పత్సమట్ల ధర్మరాజు, ప్రముఖులు కరాటం రాంబాబు, కొటికలపూడి గోవిందరావు,గన్ని వీరాంజనేయులు,గారపాటి సీతారామాంజనేయ చౌదరి, చౌటపల్లి విక్రమ్ కిషోర్,ఘంటా మురళీ రామకృష్ణ,ఘంటసాల వెంకటలక్ష్మి ,పలువుర విశిష్ట అతిథులుగా విచ్చేస్తున్నారని ఆయన తెలిపారు.

# వందే మాతరం కేవలం గీతం కాదు, భారత స్వాతంత్ర్య స్ఫూర్తికి ప్రతీక





**లింగపాలెం,మేజర్ న్యూస్ :** భారత జాతీయ గీతం “వందే మాతరం” రచించి 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా మన జాతీయగీతం చరిత్రపై అవగాహన కల్పించే కార్యక్రమం ధర్మాజిగూడెంలో ఘనంగా నిర్వహించబడింది.ఈ కార్యక్రమాన్ని శ్రీ ప్రతిభ మహిళ జూనియర్ కళాశాల,శ్రీ సాయి జూనియర్ కళాశాల ఎంఎన్ఆర్ జూనియర్ కళాశాల సంయుక్తంగా నిర్వహించాయి.ఈ కార్యక్రమానికి ధర్మాజిగూడెం ఎస్.ఐ.వెంకన్న ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కార్యక్రమంలో వక్తలు మాట్లాడుతూ, వందే మాతరం జాతీయ గీతం రచయిత బంకిమ్ చంద్ర చట్టోపాధ్యాయ్ దేశభక్తి ఉద్దీపనతో 1876లో ఈ కవితను రచించారని,ఆ సమయంలో బ్రిటీష్ పాలన గాడ్ సేవ్ ది క్వీన్ ను భారత జాతీయ గీతంగా ప్రోత్సహించేందుకు ప్రయత్నిస్తోందని వివరించారు.ఈ సందర్భంగా ఎస్.ఐ. విద్యార్థులను దేశ సేవలో ప్రేరేపించేలా మాట్లాడుతూ వందే మాతరం కేవలం గీతం కాదు, భారత స్వాతంత్ర్య స్ఫూర్తికి ప్రతీక అని పేర్కొన్నారు.కార్యక్రమంలో కళాశాలల కరస్పాండెంట్ కోసూరి నరసింహారావు, డైరెక్టర్ కోసూరి సుజాత కుమారి,ప్రిన్సిపల్ రత్నరావు,ఎమ్మెన్నార్ గవర్నమెంట్ కాలేజ్ ప్రిన్సిపల్ సత్యనారాయణ,అధ్యాపకులు, విద్యార్థులు, సచివాలయ సిబ్బంది, స్థానిక ప్రముఖులు పాల్గొన్నారు.

# కత్తితో దాడి చేసిన ఘటనలో ఆటో డ్రైవర్ మృతి



**ఏలూరు,మేజర్ న్యూస్ :** ఏలూరు రూరల్ పరిధిలోని గణేష్ నగర్ లో నివాసముంటున్న నమ్మి హరికృష్ణ (32) అనే వ్యక్తి పై కత్తితో దాడి చేసిన ఘటనలో మృతి చెందాడు. అతను ఆటో డ్రైవర్‌గా పని చేస్తూ భార్య ఇద్దరు పిల్లలతో కలిసి జీవిస్తున్నాడు.అదే ప్రాంతానికి చెందిన దీపక్ అనే వ్యక్తి ఆర్ఆర్ పేటలో టీ మాస్టర్‌గా పనిచేస్తూన్నాడు.శుక్రవారం రాత్రి సమయంలో దీపక్ హరికృష్ణపై కత్తితో దాడి చేశాడు.అతని ఆసుపత్రికి తరలించగా అప్పటికే అతని మృతి చెందినట్లు వైద్యులు ధృవీకరించారు. హత్యకు గల కారణాలు తెలియాల్సి ఉందన్నారు.

# శ్రీ నూకాలమ్మ దేవస్థానంలో విశేష పూజలు



**జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్ :** జంగారెడ్డిగూడెంలోని శ్రీ నూకాలమ్మ అమ్మవారు శుక్రవారం సందర్భంగా విశేష అలంకరణలతో భక్తులకు దర్శనమిచ్చారు. పలు పూజా కార్యక్రమాలు ప్రధాన అర్చకులు కాళ్ళకూరి శంకర మహేష్ శర్మ,విజయ పవన్ శర్మ నిర్వహించారు.వీరంపాలెం బాలా త్రిపుర సుందరీ దేవి పీఠం ఆధ్యాత్మిక ప్రతినిధి ఈమని శశి కుమార్ శర్మ అమ్మవారి ఆలయ విశిష్టత,కార్తిక మాస ప్రాముఖ్యతను వివరించారు.ఆలయ శాశ్వత చైర్మన్ డాక్టర్ రాజాన సత్యనారాయణ (పండు) కమిటీ చైర్మన్ రొంగల నాగేశ్వర రావు,ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఆలయంలో తిరుపతి రాజేష్ కుమార్,భాగ్యరాణి దంపతులు కార్తీక శుక్రవారం సందర్భంగా సుమారు 300 మంది అయ్యప్ప మాలదారులకు,భవానీ భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. దాతలను సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు చిటికెన రాంబాబు, పోలుపర్తి రాము,నౌడు నూకరాజు, తదితర పట్టణ,మహిళా కమిటీ, సేవా బృందం సభ్యులు,పలువురు భక్తులు పాల్గొన్నారు.

# వైసిపి నేతల చే కోటి సంతకాలు సేకరణ

54






**ఏలూరు,మేజర్ న్యూస్ :** వైఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్ మోహన్ రెడ్డి పిలుపు మేరకు పత్తేబాధ రైతు మార్కెట్ సెంటర్ నందు భాస్కర్ల శంకర్ బాచి,యక్కల నాని, యర్ర రాంబాబు, కడలి పాండురంగ రావు ఆధ్వర్యంలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమంనకు ముఖ్య అతిథిగా ఏలూరు నియోజకవర్గ ఇన్చార్జి మామిళ్ళపల్లి జయప్రకాష్ (జెపి) పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సెల్ వర్కింగ్ ప్రెసిడెంట్ నవుడు వెంకట రమణ,నగర అధ్యక్షులు గుడిదేసి శ్రీనివాస్, రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి నూకపెయ్యి సుధీర్ బాబు,జిల్లా అధికార ప్రతినిధి జాన్ గురునాథ్, జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు నేరుసు చిరంజీవి,జిజ్జువరపు విజయ నిర్మల,ఇనుపనూరి జగదీష్,డింపుల్ జాబ్ రిషి,జేవియార్ మాస్టర్,లుటుకుర్తి సుభాష్,బుద్దలా రాము,స్టాలిన్,పల్లి శ్రీను,కొల్లిపాక సురేష్, సముద్రాల చిన్ని,బోగిశెట్టి పార్వతి, మారడా అనిల్,ఎండి రుభేన బేగం,తులసి, విజయ లక్ష్మీ, సుజన్,జనార్ధన్,రమేష్,బండ్లమూడి సునీల్,దవులూరి రవి,వెంకటేష్, విష్ణవ్,పిట్టా ధనుంజయ్, ఘంటా రాజేశ్వర రావు,సత్యనారాయణ,బసవ,కుంచాడ శ్రీను, ఈదలాడ నాని, మేతర సురేష్, జనపరెడ్డి జగదీష్, నేతల కోటి, పాటినవలస రాజేష్,బాలాజీ, ఉయ్యాల గణేష్, మామిల్ల రాఘవేంద్ర రావు, ఇలియాస్ భాష ,వాసు, కింజింగి రాజు, పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# 10న పారిజాత గిరిలో సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు

**జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్:** జంగారెడ్డిగూడెంలోని గోకుల తిరుమల పారిజాత గిరి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో కార్తీక మాస శుభ సందర్భంగా ఈ నెల 10వ తేదీ సోమవారం సామూహిక సత్యనారాయణ స్వామి వ్రత పూజా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ఆలయ కార్య నిర్వహణ అధికారి కలగర శ్రీనివాస్,అభివృద్ధి కమిటీ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొనేవారు అచమన పాత్ర,ఐదు కొబ్బరి కాయలు తెచ్చుకోవాలని మిగిలిన పూజ ద్రవ్యములు దేవాలయం వారిచే ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈనెల తొమ్మిదో తేదీ ఆదివారం సాయంత్రం 4 గంటలలోగా తమ పేర్లను ఆలయం కౌంటర్ వద్ద నమోదు చేసుకోవాలని వారు కోరారు.

# అమరవీరుల పోరాట స్ఫూర్తితో ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడాలి



**జంగారెడ్డిగూడెం ,మేజర్ న్యూస్ :** అమరవీరుల పోరాట స్ఫూర్తితో ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడాలని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా కమిటీ సభ్యులు కె.వి.రమణ పిలుపునిచ్చారు. ఈ నెల 9వ తేదీ వరకు అమరవీరుల వారోత్సవాలు జరపాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ కేంద్ర కమిటీ పిలుపులో భాగంగా స్థానిక బోసు బొమ్మ సెంటర్ లో శుక్రవారం అమరవీరుల సంస్మరణ సభ జరిగింది.ఈ సందర్భంగా జిల్లా కమిటీ సభ్యులు కె.వి రమణ,ఇఫ్ట్ రాష్ట్ర కమిటీ సభ్యులు సరియం రామ్మోహన్, పి.డి.ఎస్.యు రాష్ట్ర నాయకులు ఈ భూషణం మాట్లాడుతూ పీడిత ప్రజల విముక్తి కోసం కులమత బేధాలు లేకుండా మనుషులందరూ సమాన హక్కులతో ఉండాలన్నారు. ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో ధర్మన్న,నెక్కలపూడి రామారావు, భీమన్న,అర్జా నాగన్న,పాదం రామకృష్ణ,నంద్యాల సుబ్బారావు తదితరులు ఎందరో అమరుల య్యారన్నారు. బిజెపి ప్రభుత్వం తీసుకు వస్తున్న విధానాలను తీవ్రంగా విమర్శించారు.ఈ సభకు ఐ.ఎఫ్.టి.యు పట్టణ కార్యదర్శి మొల్గేటి శ్రీను అధ్యక్షత వహించారు. కొత్తూరు గంగరాజు, ఎం.శ్రీను తదితరులు పాల్గొన్నారు. సభకు ముందు అమరవీరులను స్మరిస్తూ 2 నిమిషాలు మౌనం పాటించారు.

# గోదావరిలో వ్యక్తి గల్లంతు



**కుకునూర్,మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని బెస్తగూడెం గ్రామానికి చెందిన కుమ్మరపల్లి నాగార్జున (25) శుక్రవారం మధ్యాహ్నం ఆ గ్రామానికి చెందిన కొంతమంది మాలాదారులతో కలిసి నదిలో స్నానానికి వెళ్ళాడు. ప్రమాదవశాత్తు కాలుజారి నదిలో మునిగిపోయాడని,అతని కోసం అంగాలింపు చర్యలు చేపడుతున్నామని స్థానిక ఎస్సై రాజారెడ్డి తెలిపారు.

# ప్రతి ఒక్కరిలో దేశభక్తి ఉండాలి

**బుట్టాయిగూడెం : మేజర్ న్యూస్ :** ప్రతి ఒక్కరిలో దేశభక్తి ఉండాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు సరియం రామారావు అన్నారు. భారతదేశ జాతీయ గీతం వందేమాతరం రచించిన 150 సంవత్సరాల సందర్భంగా మండలంలోని రెడ్డి గణపవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు సరియం రామారావు మాట్లాడుతు వందేమాతరం గేయాన్ని రచించిన బంకించంద్ర ఛటర్జీ అయన అహింసాయుత భారత స్వాతంత్ర్య ఉద్యమంలో రణాన్ని నినాదంగా ఆలపించటానికి రచించారని తెలిపారు. వందేమాతరం నినాదంతో భారత స్వాతంత్రోద్యమంలో ఈ గేయం కీలక పాత్ర పోషించినట్లు ఆయన వివరించారు.

# ఏపీ ఆక్వా పరిశ్రమతో కలిసి పనిచేయండి

**– నార్వే సీఫుడ్ కౌన్సిల్ సభ్యులకు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ఆహ్వానం**



**ట్రోంసో–నార్వే / ఏలూరు,మేజర్ న్యూస్ :** నార్వే పర్యటనలో ఉన్న ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ట్రోంసో లోని 'నార్వే సీఫుడ్ కౌన్సిల్' ప్రధాన కార్యాలయాన్ని సందర్శించారు. నార్వే లో ఆక్వా రంగం అభివృద్ధి, సముద్ర ఆధారిత ఉత్పత్తుల వాణిజ్యం లాభదాయకంగా నడిపిస్తున్న తీరును అక్కడి అధికారులను అడిగి తెలుసుకున్నారు. మార్కెట్లలో నార్వేజియన్ సముద్ర ఆహార విలువను పెంచడానికి ఆక్వా పరిశ్రమతో కలిసి కౌన్సిల్ పనిచేస్తున్న విధానాన్ని ఆసక్తిగా విన్న ఏలూరు ఎంపీ,భారతదేశం ముఖ్యంగా రాష్ట్రంలో ఆక్వా రంగం అభివృద్ధికి ఎంతో అవకాశం ఉందని, దీనిపై తన పర్యటనలో దృష్టి పెట్టాలని మంత్రి నారా లోకేష్ చెప్పిన విషయాన్ని నార్వే అధికారులకు తెలియచేసారు. 1053 కిలోమీటర్లతో దేశంలోనే అత్యధిక తీర ప్రాంతం కలిగిన రెండో రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అని,ఆక్వా పరిశ్రమ ఎదుర్కొంటున్న సమస్యలు, పరిష్కారం కోసం ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను కౌన్సిల్ సభ్యులతో చర్చించిన ఎంపీ పుట్టా మహేష్ కుమార్. ఆంధ్రప్రదేశ్‌ను కూడా సందర్శించవలసిందిగా 'నార్వే సీఫుడ్ కౌన్సిల్" సభ్యులనుఎంపీ ఆహ్వానించారు. అంతకు ముందు ఆర్కిటిక్ కౌన్సిల్ కార్యాలయాన్ని, నార్వేజియన్ పోలార్ ఇన్స్టిట్యూట్ ను భారత ఎంపీల బృందం సందర్శించింది. ఈ సందర్భంగా మత్స్య, మైనింగ్, సముద్ర రవాణా, పెట్రోలియం వంటి రంగాలలో సమగ్ర వనరుల నిర్వహణ, వాతావరణ మార్పులపై పరిశోధన, పర్యవేక్షణ జరుగుతున్న తీరును ఆర్కిటిక్ కౌన్సిల్ డైరెక్టర్ మాథ్యూ పార్కర్ భారత బృందానికి వివరించారు.

# స్వాతంత్ర్య స్ఫూర్తిని,త్యాగాన్ని గుర్తు చేసిన వందేమాతరం గీతం




– జిల్లా ఎస్పీ కె ప్రతాప్ శివ కిషోర్




**ఏలూరు,మేజర్ న్యూస్ :** 150వ వసంతం పూర్తి చేసుకున్న వందేమాతరం గీతం పురస్కరించుకొని శుక్రవారం వందేమాతరం గీతాలాపనను దేశభక్తి తో జిల్లా ఎస్పీ కె ప్రతాప్ శివ కిషోర్ ఆదేశాలపై పోలీస్ సిబ్బంది స్థానిక పోలీస్ ప్రధాన కార్యాలయం పెరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించారు. జిల్లా ఎస్పీ ముందుగా భారత మాత చిత్రపటానికి పూలమాల వేశారు. గీతాలాపన కార్యక్రమం జిల్లా పోలీస్ శాఖ,పోలీసు అధికారులు,సిబ్బంది శ్రీ సురేష్ చంద్ర బహుగుణ ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థిని, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. దేశభక్తిని,జాతీయ స్ఫూర్తిని పెంపొందించే లక్ష్యంతో నిర్వహించిన కార్యక్రమంలో పోలీసు సిబ్బంది గీతాన్ని ఆలపించారు. సిబ్బందిలో జాతీయ భావాన్ని, ఐక్యతను మరింత బలోపేతం చేసిందన్నారు.జిల్లా ఎస్పీ మాట్లాడుతూ స్వర్గీయ బకిన్ చటర్జీ 1852లో రచించిన వందేమాతర గీతాన్ని 1875లో భారత దేశ జాతీయ గీతంగా గుర్తించబడిందని,దేశ స్వాతంత్ర్యం కోసం జరిగిన పోరాటంలో చూపించిన స్ఫూర్తిని,త్యాగాన్ని గుర్తు చేస్తుందని అన్నారు. ప్రజలకు సేవా చేసే ప్రతి పోలీస్ అధికారి,సిబ్బంది ఈ స్ఫూర్తిని కొనసాగించాలని ఎస్పీ పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పి ఎన్ సూర్యచంద్ర రావు,డిఎస్పీ డి.శ్రావణ్ కుమార్, డిటిసి డీఎస్పీ ప్రసాద్,ఏఆర్ డీఎస్పీ చంద్ర శేఖర్,3 టౌన్ ఇన్స్పెక్టర్ కోటేశ్వర రావు, మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ ఎం.సుబ్బారావు,ఆర్ఐ లు పవన్ కుమార్,సతీష్,ఆర్. ఎస్.ఐలు నరేంద్ర,భాస్కర రావు, అమరేశ్వర రావు,సత్య నారాయణ,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఏడాదిన్నర పాలనలోనే ఎన్నో విజయాలు

- **రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి**
- **రూ 70 లక్షలతో కొర్లగుంట**
- **వేల్పుచర్లలో సిసి రహదారులకు శంకుస్థాపన**



**ముసునూరు,మేజర్‌న్యూస్ :** ముసునూరు మండలం కొర్లగుంట,వేల్పుచర్ల గ్రామంలో రూ70లక్షలతో సిసి రహదారులకు,కొర్లగుంట – సింహాద్రిపురంలో రూ. 2.30 లక్షలు ( 90 శాతం సబ్సిడీ) మినీగోకులం అభివృద్ధి కార్యక్రమాలకు రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి శ్రీకారం చుట్టారు. గ్రామంలో ప్రజలు, మహిళలు పూలమాలలు వేసి మంత్రి కొలుసు పార్థసారథి ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడుతూ ఏడాదిన్నర పాలనలోనే ఎన్నో విజయాలు సాధించామని, రానున్న రోజులు అన్ని మంచి రోజులేనని అన్నారు. రాష్ట్రంలో అన్ని వర్గాలు ప్రజలు మనోభావాలు అనుగుణంగా అభివృద్ధి, సంక్షేమ పథకాలు అందించటమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని ఆయన స్పష్టం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా కూటమి ప్రభుత్వంలో రోడ్ల అభివృద్ధికి అత్యధిక ప్రాధాన్యతను ఇస్తున్నామని అన్నారు.

రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమం రెండు బ్యాలెన్స్‌గా ముందుకు సాగుతూ దేశంలో ఎక్కడ లేనివిధంగా పెద్దమొత్తంలో పెన్షన్లు ఇస్తున్నామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్నాక్యాంటీన్లను పునరుద్ధరించి కేవలం రూ.15లకే మూడుపూటలూ కడుపునిండా భోజనం పెట్టి నిరుపేదలు ఆకలి తీర్చిన ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. తల్లికి వందనం అమలు చేసి, కుటుంబంలో ఎంతమంది ఉంటే అంతమందికి రూ. 15 రూపాయలు చొప్పున అందిస్తున్నామని అన్నారు. డిఎస్సీ ద్వారా 16,347 ఉపాధ్యాయుల పోస్టులను నియమించామని అన్నారు.ఈ కార్యక్రమంలోడివిజనల్‌పంచాయతీఅధికారి యం.పి.యల్. సుందరి, తహశీల్దారు డి.ప్రశాంతి,యంపిడిఓ పి.ఏసుబాబు, వివిధ శాఖల అధికారులు,సచివాలయ ఉద్యోగులు, ప్రజా ప్రతినిధులు,కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## వడలిలో భక్తిశ్రద్ధలతో అయ్యప్ప మాలధారుల పేటతుళ్ళి



**పెనుగొండ, మేజర్ న్యూస్:** పెనుగొండ మండలంలోని వడలి గ్రామంలో అయ్యప్పమాలధారులు పేటతుళ్ళి ఆడుతూ గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణాన్ని నెలకొల్పారు. శ్రీ అయ్యప్ప దీక్షాపీఠం ఆధ్వర్యంలో గురుభవానీలు,నక్కా శ్రీను,వీది శ్రీను సారథ్యంలో ఈ కార్యక్రమం జరిగింది. అయ్యప్ప స్వామి నామస్మరణతో వడలి గ్రామం పల్లకీ ఊరేగింపుతో కాంతిమయంగా మారింది.గురుభవానీలు మాట్లాడుతూ ఈ నెల 11వ తేదీ మంగళవారం నాడు ఇరుముళ్ళు కార్యక్రమం అనంతరం యాత్ర ప్రారంభమవుతుందని తెలిపారు.

## బిఎస్ఆర్ సౌజన్యంతో గోడ గడియారాలు పంపిణీ



**కైకలూరు,మేజర్ న్యూస్ :** స్థానిక,భారతదేశ జాతీయ గీతం వందేమాతరం రచించి 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా కైకలూరు మండలం వేమవరప్పాడు గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాల స్కూల్ ఉపాధ్యాయుల కోరిక మేరకు జాతీయ బీసీ సంక్షేమ సంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తెలుగుదేశం పార్టీ నాయకులు బూరుబోయిన శ్రీనివాస రావు(బి ఎస్ ఆర్) సౌజన్యంతో గోడ గడియారాలు అందించారు. ఈ సందర్భంగా ఈ సమాజంలో మానవుడికి టైము చాలా విలువైనది శుభ కార్యక్రమాలకి ఇంటి నిర్మాణ ముహూర్తానికి పనులు ప్రారంభించాలన్న ముందుగా చూసుకునేది టైం ఉపాధ్యాయులు విద్యార్థులు టైంకు స్కూల్‌కి వెళ్లడం మధ్య మధ్యలో టైం ఎంత అయ్యిందని చూసుకుంటూ ఉంటారు. ప్రతి పని చేయాలన్న టైము గుర్తు చేస్తుంటాదని పలువురు బి ఎస్ ఆర్‌ని అభినందించారు. గతంలో శ్రీనివాస్ ఆధ్వర్యంలో యువతకు వాలీబాల్ కిట్లు, విద్యార్థులకు నోటుబుక్స్ పెన్నులు, పేద విద్యార్థులకు ఆర్థిక సాయం ఇలా ఎన్నో కార్యక్రమాలు నిర్వహించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు బోయిన గోవర్ధన్, అభిమానులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## వందేమాతరం స్ఫూర్తితో యువత పోరాడాలి

**– ఎంపీ పుట్టా మహేష్ కుమార్ హితవు**



**ఏలూరు,మేజర్ న్యూస్ :** భారత స్వాతంత్ర్య ఉద్యమ సమయంలో బెంగాల్‌లో పుట్టి దేశమంతా వ్యాపించి, బ్రిటీష్ పాలకులను గడగడలాడించిన మహోజ్వల దేశ భక్తి గీతం 'వందేమాతరం'కి 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఎంపీ క్యాంపు కార్యాలయంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఎంపీ కార్యాలయానికి వచ్చిన పాఠశాల విద్యార్థులు వందేమాతరం గీతాలాపన చేశారు. నార్వే పర్యటనలో ఉన్న ఎంపీ పంపిన సందేశాన్ని ఆయన కార్యాలయ సిబ్బంది చదివి వినిపించారు. బానిస సంకెళ్లను తెంచుకుని స్వాతంత్ర్యం కోసం పోరాటం చేయటంలో, కోట్లాది మంది భారతీయులను ఉత్తేజపరిచిన వందేమాతర గేయం రచించి 150 సంవత్సరాలు అయిన సందర్భంగా ఏలూరు పార్లమెంటు నియోజకవర్గం సహా దేశ ప్రజలందరికీ ఎంపీ శుభాకాంక్షలు తెలిపారు. వందేమాతరం స్ఫూర్తిగా సమాజంలో జరిగే అన్యాయాలు,అక్రమాలకు వ్యతిరేకంగా యువత పోరాడాలని, పెరిగిపోతున్న డ్రగ్స్, గంజాయి మహమ్మారులను పారద్రోలటంలో తమవంతు పాత్ర పోషించాలని ఎంపీ పిలుపునిచ్చారు. ప్రధాని నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు ఏడాది పాటు జరిగే వందేమాతరం వేడుకల్లో ప్రజలంతా పాల్గొనాలని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కోరారు.